తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
30 ఏళ్ళ ప్రస్థానం వార్త 30 వార్షికోత్సవం 1996 - 2026

## రాపూరు ఘాట్ రోడ్లో లారీ బోల్తా..



చిట్వేలి, మే 20 ప్రభాతవార్త: చిట్వేలి - రాపూరు ప్రధాన రహదారిలో బుధవారం లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ తన్నేరు.రవీంద్ర (25)కు కుడి మోచేయి విరిగిందని ఏఎస్ఐ వెంగయ్య తెలిపారు. వివరాలు ఇలావున్నాయి. చిలకలూరుపేట చీమకుర్తి వద్ద నల్లబండల లోడుతో చిట్వేలికి వస్తూ మండల పరిధిలోని రెండవ మలుపు వద్ద ప్రమాదవశాత్తు లారీ బోల్తా పడింది. నాగవరంలో నిర్మిస్తున్న గంగమ్మ గుడికి దాతలు వితరణ చేసిన నల్లపాలీస్ బండలు తీసుకువస్తూ ఈ ప్రమాదానికి గురైంది. సమాచారం తెలుసుకున్న ఏఎస్ఐ, తన సిబ్బందితో కలసి సంఘటనా స్థలాన్ని పరిశీలించి, బాధితుడికి చిట్వేలి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించారు. తదుపరి మెరుగైన చికిత్స కోసం లారీ ఓనర్ ఉన్నవ.శ్రీనివాసులు డ్రైవర్ని తీసుకొని వెళ్లినట్లు పోలీసులు తెలిపారు.

## కాణిపాకంలో వేసవి భక్తుల రద్దీ

### - దర్శనానికి 4 గంటలు



కాణిపాకం, మే 20 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయం బుధవారం వేసవి రద్దీతో కిటకిట లాడింది. ఆలయంలో సాధారణంగా వరుస సెలవులు, వారాంతపు రోజుల్లో భక్తుల రద్దీ తీవ్ర స్థాయిలో వుంటుంది. అయితే గత కొద్ది రోజులుగా విద్యార్థులకు వేసవి సెలవులు రావడంతో బుధవారం ఆలయంలో తీవ్ర స్థాయిలో భక్తుల రద్దీ నెలకొంది. రూ.100 శీఘ్ర దర్శనం, రూ.150 అతి శీఘ్ర దర్శనం టిక్కెట్లు తీసుకున్న భక్తులు సైతం సుమారు 4 గంటలకు పైగా స్వామి దర్శనం కోసం క్యూ లైన్లలో వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది.

## గంగమ్మా.. మా అమ్మా..

# చల్లనిచూపు చూడవమ్మా!!

### మహోజ్వలిత శోభతో శ్రీ తిరుపతి గంగమాంబ విశ్వరూప దర్శనం



కుప్పం, మే 20 ప్రభాతవార్త

కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారు విశ్వరూప దర్శనంతో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి దర్శన భాగ్యం కోసం అశేష భక్త జనం ఆ చల్లని తల్లి చూపు కోసం ఉదయం నుండి రాత్రివరకు వేల సంఖ్యలో ఆలయంకు తండోప దండాలుగా చేరుకున్నారు. అమ్మా.. తల్లీ.. గంగమ్మా.. మమ్మల్ని చల్లంగ చూడమ్మా అంటూ భక్తులు కొంగుబంగారమైన మోక్ష ప్రదాయనిని మొక్కుకున్నారు. 24గంటలపాటు శిరస్సు ఊరేగింపు అనంతరం బుధవారం ఉదయం ఆలయం వద్దకు అమ్మవారి శిరస్సు చేరుకుంది. అనంతరం అమ్మవారిని బంగారు ఆభరణాలతో, 30కిలోల వెండి నాగపడిగతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ పూజారుల బృందం అమ్మవారికి పూజలు, మహామంగళహారతి నిర్వహించాక భక్తజన కోటి ఆలయంలో పోటెత్తింది. ఇసుకేస్తే రాలనంత జనం అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్లలో బారులు తీరారు. ఉదయం నుండి రాత్రి 11గంటల వరకు ఆలయం వద్ద ఏర్పాటుచేసిన క్యూలైన్లు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు అమ్మవారి దర్శనం కోసం ఉత్సాహం చూపారు. మహోజ్వలిత శోభతో ప్రకాశిస్తూ దర్శనమిచ్చిన అమ్మవారిని మరింత దగ్గరగా చూడాలని భక్తజన కోటి ఉబలాటపడ్డారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం లభించేలా ఆలయ కమిటీ, అధికారులు చర్యలు చేపట్టారు. అమ్మవారి దర్శనం అనంతరం శ్రీ ప్రసన్న ముత్తుమారెమ్మ ఆలయ ఆవరణలో భక్తులు భారీగా అమ్మవారికి జంతుబలులు ఇచ్చి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు పెద్ద ఎత్తున పొంగళ్లు, చల్లిపిండిలతో అమ్మవారికి నైవేద్యం పెట్టారు. రాత్రి 11గంటల వరకు అమ్మ వారి దర్శనం కొనసాగింది. తదనంతరం అమ్మవారిని ఆమె పుట్టింటికి తీసుకెళ్లిన అనంతరం అమ్మవారికి అక్కడ వడిబాల సమర్పించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. తదనంతరం అమ్మవారు జలవాసమేగే కార్యక్రమంను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

**జనసంద్రంగా మారిన కుప్పం :** శ్రీ తిరుపతి గంగమాంబ జాతర బుధవారం అమ్మవారి విశ్వరూప దర్శనం సందర్భంగా కుప్పం పట్టణం జనసంద్రంగా మారింది. పట్టణంలోని ప్రధాన రహదారితో పాటు ఇతర రహదారులన్నీ భక్తజనంతో నిండాయి. ఆంధ్ర ప్రాంత భక్తులే కాక కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలనుండి సైతం భక్తులు అధిక సంఖ్యలో కుప్పంకు తరలిరావడం

# శ్రీతిరుపతి గంగమ్మ సేవలో సిఎం దంపతులు

### అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ !!

### రాష్ట్ర ప్రజలు.. కుప్పం ప్రజలకు అంతా మంచి జరగాలని ప్రార్థనలు !!



అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న సిఎం చంద్రబాబు దంపతులు, ఆలయంలో మొక్కుకుంటున్న సిఎం దంపతులు

కుప్పం, మే 20 ప్రభాతవార్త

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ అమ్మవారిని బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, సిఎం సతీమణి నారా భువనేశ్వరి దర్శించుకున్నారు. అమ్మవారి జాతరలో భాగంగా బుధవారం అమ్మవారు విశ్వరూప దర్శనమిచ్చారు. ఈ దర్శన కార్యక్రమంకు సిఎం దంపతులు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి దంపతులకు ఆలయం వద్ద ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, ఆలయ ఛైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం తదితరులు ఘనస్వాగతం పలికారు. పూజారులు పూర్ణకుంభంతో స్వాగతించారు. అనంతరం ముఖ్యమంత్రి దంపతులు అమ్మవారికి, రాష్ట్ర ప్రభుత్వం, తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) తరపున సారె, పట్టువస్త్రాలు, శ్రీవారి ప్రసాదాన్ని సమర్పించారు. అనంతరం సిఎం దంపతులకు ఆలయం తరపున అమ్మవారి వస్త్రాలు , తీర్థ ప్రసాదాలు అందించారు. వేదపండితులు వారికి ఆశీర్వచనం చేశారు. అనంతరం అమ్మవారి హుండీలో కానుకలు వేశారు. అనంతరం ఆలయం వెలుపలకు వచ్చి ప్రజలకు, భక్తులకు సిఎం చంద్రబాబునాయుడు అభివాదం చేస్తూ, పలుకరిస్తూ ముందుకు సాగారు. ప్రజలు కూడా సిఎం చంద్రబాబునాయుడును చూసేందుకు ఎంతో ఉత్సాహం చూపారు. కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, డిఎస్పీ పార్థసారథి, కడ ఎపిడి శ్రీనివాసులు రాజు, ఆర్డీఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భానుడి భగభగలు

### బయటకు రావద్దు...విపత్తుల నిర్వహణ శాఖ

### 45 డిగ్రీలకు ఉష్ణోగ్రత



తిరుపతి,మే 20ప్రభాతవార్త: భానుడి భగభగలతో ఒక్క సారిగా ఉష్ణోగ్రతలు భారీ స్థాయికి చేరాయి. వడ గాల్పులు.. ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. ఈ సమయంలోనే విపత్తుల నిర్వహణ శాఖ బిగ్ అలర్ట్ జారీ చేసింది. గురువారం అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించింది. ఇప్పటికే 46 డిగ్రీల వరకు నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు రెండురోజులు 50 డిగ్రీలకు చేరుతాయని వెల్లడించింది. అయిదు రోజుల పాటు పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.ఇప్పటికే తిరుపతి,చిత్తూరు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు వేడి పుట్టిస్తున్నాయి. గురువారం రికార్డు స్థాయిలో ఎండలు మండి పోతాయని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. జిల్లాల్లో 46 నుంచి 49 డిగ్రీల వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని తెలిపింది. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో బుధవారం 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. వడగాడ్పుల తీవ్రత మరింత పెరుగనుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వచ్చే ఆదివారం వరకు వడగాడ్పులు కొనసాగుతాయని వెల్లడించారు. ఉదయం పది గంటల తరువాత ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు.మరింత అధికంగా మంచినీళ్ళు,మజ్జిగ,కొబ్బరిబొండాలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# మరుగుదొడ్లు నిర్మించారు : ప్రారంభించటం మరిచారు!!

### రూ. లక్షలు వెచ్చించి చీకటి పనులకు నిలయంగా మార్చారు

శ్రీకాళహస్తి,మే 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి పురపాలకసంఘంలో ప్రభుత్వ పథకాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వ సొమ్ము లక్షలు వెచ్చించి నిర్మించే పథకాలు పర్యవేక్షణ లేకుండా నిరుపయోగంగా మారాయి. ఎన్‌టిఆర్ పార్కు పక్కన నిర్మించిన మరుగుదొడ్లను మూత వేసి ఉంచారు.ఈ మరుగుదొడ్లను మున్సిపాలిటి నిర్మించింది. కనీసం దీనికి సంబంధించిన పర్యవేక్షణ కాదు కదా ఉన్నట్లు కూడా అధికారులు గుర్తించటం లేదు. దాంతో ఈ మరుగుదొడ్లకు కనీసం తాళాలు కూడా తగిలించకపోవటంతో ఇవి 'చీకటి పనులకు' శృంగా లీలలకు నిలయంగా మారాయి.వివరాలు పరిశీలిస్తే శ్రీకాళహస్తి మున్సిపాలిటి 2014లో ఎన్‌టిర్ పార్కును ఏర్పాటు చేసారు. ఇది ప్రజలకు ఎంతో అందుబాటులో ఉంది. ఇక్కడకు నిత్యం వందలాది మంది పట్టణ వాసులు ఇక్కడకు వస్తారు. అంతేకాక పిల్లలు ఆటలాడుకొనుటకు చక్కటి ఏర్పాట్లు చేసారు.వాటిని ప్రైవేటు వ్యక్తులకు అందించారు.




మరుగుదొడ్ల పై పర్యవేక్షణ కొరవడి . . .

శ్రీకాళహస్తి మున్సిపాలిటి స్వచ్ఛ భారత్ కీప్ అవర్‌టౌన్,క్లీన్‌పే, యూజ్ పబ్లిక్ టాయిలెట్స్(పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం) అంటూ కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. 2019లో ఈ నిధులతో శ్రీకాళహస్తి పానగల్‌లోని ఎన్‌టిఆర్ పార్కు పక్కన ఎంపిడిఓ కార్యాలయానికి వెళ్ళుదారిలో మరుగుదొడ్లను మహిళలు, పురుషులకు వేర్వేరుగా నిర్మించారు. అయితే వాటిని ప్రారంభించలేదు. ఇక్కడ ఎంపిడిఓ కార్యాలయం,ఎంఇఓ, వ్యవసాయ,ఆరోగ్య కేంద్రం, వెలుగు కార్యాలయం ఉపాధి హామీ పథకం పర్యవేక్షణ ఎడిబి బ్యాంకు ఉన్నాయి. ఇక్కడకు నిత్యం జనసమర్థం అధికంగా ఉంటాయి. మరుగుదొడ్లను నిర్మించిన అధికారులు ఎందుకో ప్రారంభోత్సవం మరిచారు. ఇక ఎన్‌టిఆర్ పార్కులో నిత్యం వేలాది మంది ఉంటారు.వారికి మరుగుదొడ్ల సదుపాయం లేదు. అయితే మున్సిపాలిటి నిర్మించిన మరుగుదొడ్లను ఎందుకు ప్రారంభించలేదో తెలియలేదు.ఏరియా ఆసుపత్రి వద్ద మరుగుదొడ్లను నిర్మించి ప్రారంభించారు.కానీ పర్యవేక్షణ లేక అధ్వాన్నంగా మారాయి.

ఈ మరుగుదొడ్లకు సంబంధించి కమిషనర్ భవాని ప్రసాద్ వివరణ కోరగా ఇక్కడ బోర్డులు ఏర్పాటు చేయమని సంబంధిత డిఇకి ఆదేశించారు. అయితే డిఇ ఇక్కడ పర్యవేక్షణకు సిబ్బంది నియమించాల్సి ఉందన్నారు. ఇక్కడ మరుగుదొడ్లకు సంబంధించి సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు.

# ప్రారంభమైన మామిడి వ్యాపారం

### - బేర్నిషా టన్ను రూ.53 వేలు



బంగారుపాళ్యం, మే 20 ప్రభాతవార్త: ఈ ఏడాది మామిడి వ్యాపారం ప్రారంభమైంది. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో 54 మార్కెట్ మండీలు వున్నాయి. ఇందులో కొన్ని మాత్రమే మామిడి వ్యాపారంను బుధవారం ప్రారంభించాయి. ఇందులో భాగంగా బేర్నిషా రకం మామిడి కాయలు టన్ను 53 వేల రూపాయల ధర పలికింది. రైతులు, వ్యాపారులు తమ మామిడి తోటల్లోని వివిధ రకాల కాయలకు కవర్లను కట్టారు. ఈ కవర్లు కట్టడం వల్ల కాయ నాణ్యత, పరిమాణం మెరుగ్గా వుంటుందని మార్కెట్‌లో ఈ రకం మామిడి కాయలకు ఆశించిన స్థాయిలో ధరలు పలుకుతాయని రైతుల భావిస్తున్నారు. ఇందులో భాగంగా కవర్లు కట్టిన బేర్నిషా కాయలు టన్ను ధర 53 వేల రూపాయలు పలుకగా కవర్లు కట్టిన మల్లిక రకం మామిడి కాయలు టన్ను 55 వేల రూపాయలు, కవర్లు కట్టిన ఖాదర్ రకం మామడి కాయలు టన్ను 56 వేల రూపాయలు, కవర్లు లేని ఖాదర్ రకం కాయలు టన్ను 30 వేల రూపాయలు ధర పలికింది. అలాగే నాటి రకం మామిడి కాయలు టన్ను 6 వేల రూపాయలకు అమ్మకాలు జరిగాయి. నాణ్యత కల్గిన వివిధ రకాల మామిడి కాయలను బెంగళూరు, హైదరాబాదు నగరాలకు వ్యాపారులు తరలిస్తున్నారు. అలాగే నాటి రకం కాయలను పచ్చళ్ళు నిమిత్తం కర్నాటక బెల్గాంకు తరలిస్తున్నారు. ఈ ధరలు మరింత పెరిగే అవకాశం వుంది. అధిక శాతం రైతులు, వ్యాపారులు తమ తోటల్లోని వివిధ రకాల మామిడి కాయలకు కవర్లు కట్టి వున్నారు. ఈ రకం మామిడి కాయలకు మార్కెట్‌లో మంచి ధర లభిస్తోంది. అలాగే కవర్లు కట్టని కాయలకు సైతం మార్కెట్‌లో ధరలు పెరిగే అవకాశం వుంది.

# చంద్రగిరి మహిళకు బాబు భరోసా

### బాధిత కుటుంబానికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరామర్శ.

### గల్ఫ్ దేశంలో చిక్కుకున్న మహిళ అంశంపై స్పందించిన జిల్లా యంత్రాంగం.

### మహిళను స్వదేశానికి రప్పించేందుకు ప్రత్యేక చర్యలు.



చంద్రగిరి, మే 20 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఓ మహిళ జీవనోపాధి నిమిత్తం గల్ఫ్ దేశానికి వెళ్లి, అక్కడ అనుకోని పరిస్థితుల్లో చిక్కుకుని స్వదేశానికి తిరిగి రాలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఆమె తల్లిదండ్రులు తీవ్ర ఆవేదనతో తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడునీ ఆశ్రయించారు. బాధిత కుటుంబం పరిస్థితిని పరిశీలించిన జిల్లా ఎస్పీ వెంటనే స్పందించి, జిల్లా కలెక్టర్ డా... వెంకటేశ్వర్ సహకారంతో మహిళను సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన అన్ని సహాయక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ వెంకట రావు (పరిపాలన) సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ, మహిళను స్వదేశానికి రప్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

# 'మట్టి' మాటలు గట్టి 'తూటా'లు !

ప్రభాతవార్త-తిరుపతి:

వడింగాడు మునస్వామి థామస్..ఈ పేరు చెబితే బహుశా చాలా మందికి తెలియక పోవచ్చు. కానీ వి. ఎం. థామస్ అనగానే అందరూ గుర్తు పట్టేస్తారు. సంతాన సాఫల్య కేంద్రం నిర్వాహకుడిగా, గంగాధర నెల్లూరు ఎమ్మెల్యేగా చిరపరిచితుడు. సౌమ్యుడిగా పేరు పొందిన ఆయన మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలు తెలుగుదేశంలో దుమారం లేపాయి.

జి డి నెల్లూరు టిడిపి ఎమ్మెల్యే డాక్టర్ వి ఎం థామస్ మట్టి అక్రమ రవాణా, పార్టీ సర్వేలపై చేసిన వ్యాఖ్యలు తూటాల్లా పేలాయి. రాజకీయ వర్గాలలో హాట్ టాపిక్ గా మారింది. సామాజిక మాధ్యమాలు, కొన్ని మీడియా చానళ్లలో ప్రత్యేక కథనాల మూలంగా మారాయి. మంగళవారం ఆయన చిత్తూరులో ఎంపీ దగ్గుమల్ల ప్రసాద రావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళిమోహన్ తో కలసి మీడియాతో మాట్లాడుతూ సొంత పార్టీ ఎమ్మెల్యేలపై ఆరోపణలు చేశారు. తన నియోజక వర్గంలో ఎవరైనా ట్రాక్టర్ లో మట్టి ( గ్రావెల్) తమిళనాడుకు తరలిస్తే ఎమ్మెల్యే అక్రమ రవాణా చేస్తున్నాడు, ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారంటూ మీడియాలో కథనాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పులివర్తి నాని ప్రాధాన్యత వహిస్తున్న చంద్రగిరి, గాలి భానుప్రకాష్ ఎమ్మెల్యేగా ఉన్న నగరి నుంచి టిప్పర్లలో గ్రావెల్ తరలించినా



వార్తలు రావడం లేదన్నారు. అలాగే తాను, ఉమ్మడి జిల్లాలోని ఇతర ఎస్సీ ఎమ్మెల్యేల పని తీరు బాగా లేదని సర్వే సంస్థలు తక్కువ ర్యాంకులు ఇస్తున్నాయని ధ్వజం ఎత్తారు. సర్వే సంస్థలకు రూ ఐదు లక్షలు ఇస్తే అద్భుతంగా ఉందంటూ రిపోర్టులు ఇస్తున్నాయని ఆరోపించారు. అందరూ కలిసి ఎస్సీ ఎమ్మెల్యేలను ఎదగకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల సత్యవేడు ( ఎస్సీ) నియోజక వర్గం ఎమ్మెల్యే ఆదిమూలం, ఆయన కుమారుడు సుమన్ పార్టీ నేతలపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. తమ నియోజక వర్గం టిడిపి సమన్వయ కర్త శంకర్ రెడ్డి తానే ఎమ్మెల్యే అన్నట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆయన అడ్డూ అదుపు లేకుండా చెన్నైకి ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా చేస్తున్నారని ఆరోపించారు. టిడిపి పెద్దలు తనవద్ద ఖర్చు పెట్టించిన డబ్బు తిరిగి ఇచ్చేస్తే పదవికి రాజీనామా చేశానన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ముగ్గురు ఎస్సీ ఎమ్మెల్యేలు ఉన్నారు. ఐదుగురు రెడ్లు, నలుగురు కమ్మవారు ఒక బలిజ, ఒక మైనారిటీ వర్గం వారు ఉన్నారు. ఇందులో ఇద్దరు వైసిపి పార్టీకి చెందిన వారు కాగా, ఒకరు జనసేన పార్టీ వ్యక్తి. దాదాపు సగం నియోజక వర్గాలలో అక్రమ రవాణా జరుగుతోందని వార్తలు వస్తున్నాయి . చంద్రగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, నగరి, జి డి నెల్లూరు, చిత్తూరు నియోజక వర్గాల నుంచి ఇసుక, గ్రావెల్, గ్రానైట్ అక్రమంగా తమిళనాడుకు తరలి పోతున్నారని అంటున్నారు. పలమనేరు, పుంగనూరు, పూతలపట్టు, మదనపల్లె నియోజక వర్గాల నుంచి కర్ణాటక రాష్ట్రానికే అక్రమ రవాణా జరుగుతోంది. తిరుపతిలో భూ కబ్జాలు, ఆక్రమణలు రౌడీయిజం ఎక్కువ అవుతోందని వైసిపి వారు ధర్నాలు చేస్తున్నారు. ఈ నేపద్యంలో కూటమి ప్రభుత్వం మేల్కోవాలని, సీఎం చంద్రబాబు కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎర్రచందనం ముద్దాయిపై పీడీ యాక్ట్

## తెలుగుదేశం మరింత బలోపేతంకు చర్యలు

### - జిల్లా అధ్యక్షుడు షణ్ముగంరెడ్డికి సిఎం సూచన

## శివయ్య హుండీ ఆదాయం రూ.2.45కోట్లు

4లో

# అన్నివర్గాల సంక్షేమం కూటమి ప్రభుత్వం లక్ష్యం
## - యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్

కుప్పం, మే 20 ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం కుప్పంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చేతి,కులవృత్తిదారుల సంక్షేమంకు సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో పేదరికం ఉండరాదనే లక్ష్యంతో సిఎం చంద్రబాబునాయుడు రోజుకు 18గంటలు పనిచేస్తూ అన్ని విధాలా రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. యువతను ఆదుకున్న వ్యక్తి సిఎం చంద్రబాబు అన్నారు. యాదవులకు అవసరమైన కళ్యాణ మండపం, శ్రీకృష్ణ ఆలయ నిర్మాణం కుప్పంలో జరిగేలా సిఎం చంద్రబాబునాయుడును కోరుతామన్నారు. కుప్పం నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం కోసం సిఎం అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారన్నారు. కుప్పంలో వైకాపా హయాంలో జరిగిన మున్సిపల్ ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జరిగాయన్నారు. సమావేశంలో యాదవ సంఘయువనేత మణియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులకై జనం ఇబ్బందులు

కుప్పం, మే 20 ప్రభాతవార్త



కుప్పంలో శ్రీ తిరుపతి గంగమ్మ జాతరకు హాజరైన భక్తులు, జనం సకాలంలో బస్సులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3.30గంటల ప్రాంతంలో వివిధ మార్గాల్లో వెళ్లేందుకు భక్తులు, ప్రయాణీకులు డిపోకు చేరుకోగా ఒక్క బస్సు కూడా కన్పి ంచలేదు. దీంతో భక్తులు బస్సుల కోసం ఎదురుచూడాల్సి వచ్చింది. ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ ట్రాఫిక్‌జామ్‌తో బస్సులు సకాలంలో రాలేదని చెప్పడం జరిగింది. చివరకు ఎలాగోలా జనం గమ్యస్థానాలకు చేరారు.

## సోషియల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు పాసులా..?

కుప్పం, మే 20 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు పర్యటన సందర్భంగా కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయంలో స్థలాభావం వల్ల మీడియాను ఉన్నతాధికారులు అనుమతించలేదు. లైవ్ లింక్‌లు, ఫోటోలను సమాచార శాఖ అధికారులు అందించారు. అయితే కుప్పంలో ఉన్న కొందరు సోషియల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు సిఎం పర్యటనకు సంబంధించి డూ ్యటీ పాసుల పేరిట అమ్మవారి ఆలయంలో విధులు నిర్వహించేలా పాసులు అందడం పట్ల విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులకు విధుల నిమిత్తం ఇచ్చే డ్యూటీ పాసులు సోషియల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు ఎలా వచ్చాయో. ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులు తగు విచారణ చేయాలని కుప్పం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కోరారు.

## భూముల రీసర్వేను సద్వినియోగం చేసుకోండి

వి.కోట, మే 20 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఎస్ బండపల్లి పంచాయతీ జోడివెర్రి వానిపల్లె రెవెన్యూ పరిధిలో నిర్వహించనున్న భూముల రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ఉదయ్ సంతోష్ తెలిపారు.ఎస్ బండపల్లి పంచాయతీ జోడివెర్రివాని పల్లె రెవెన్యూ పరిధిలోని రైతులతో బుధవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రి సర్వే ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రైతులకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం రెవెన్యూ సిబ్బంది సహకారంతో రైతుల భూములను రీసర్వే చేసి హద్దులు చూపించి నూతనంగా పాసుపుస్తకాలు అందజేస్తుందని తెలిపారు. ముందస్తు సమాచారం అందించి రెవెన్యూ సిబ్బంది రి సర్వేకు రానున్నట్లు వారు తెలిపారు.ప్రతి ఒక్కరు రెవెన్యూ సిబ్బంది కి సహకరించి భూ సర్వే విజయవంతానికి సహకరించాలని పిలుపునిచ్చారు.జోడి వెర్రివానిపల్లి రెవెన్యూ పరిధిలో మొత్తం 73 ఖాతాలలో పట్టా భూములు 169.20 ఎకరాలు, ప్రభుత్వ భూమి93.29 ఎకరాలు కలిపి మొత్తం262.49 ఎకరాల విస్తీర్ణంలోని భూములను రి సర్వే చేయనున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా ఇదివరకే మండల పరిధిలో నిర్వహిస్తున్న రి సర్వే ను సత్వరం పూర్తి చేసి సకాలంలో రైతులకు నూతన పాస్ పుస్తకాలు అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సిబ్బంది,పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## అమ్మవారి మొక్కుబడులకు వేషధారణలు



కుప్పం, మే 20 ప్రభాతవార్త

ఏడాదికోసారి జరిగే శ్రీ తిరుపతి గంగమాంబ జాతరలో మొక్కులు కలిగిన భక్తులు వివిధ రకాల వేషధారణలతో వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. బుధవారం అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుటకు విచిత్ర వేషధారణలు ధరించారు. పలువురు అమ్మవారి వేషంలో రాగా మరికొందరు పురుష, స్త్రీ వేషధారణలతో అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు నోటికి శూలాలు గుచ్చుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## అధికారుల గైర్హాజరుపై ఎంపిపి ఆగ్రహం

పెనుమూరు, మే 20 ప్రభాతవార్త:



మండల సమస్యలను చర్చించి పరిష్కరించడానికి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి మండల పరిధిలోని కీలక శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై ఎంపిపి హేమలత సురేష్‌రెడ్డి ఆగ్రహం, అసహనం వ్యక్తం చేశారు. ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశహాలులో బుధవారం ఎంపిపి హేమలత సురేష్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అటవీశాఖ, ఎక్సైజ్, ఆర్టీసీ అధికారులు గైర్హాజరు అయ్యారు. ఈ సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ ఇకపై జరిగే సమావేశానికి అధికారులు విధిగా హాజరై ప్రజ సమస్యలపై సభ్యులు ప్రశ్నించి ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిటిసి సుభాషిణి మాట్లాడుతూ అధికారులు ఎక్కడా ప్రొటోకాల్ పాటించడం లేదని, వెలుగు సమాఖ్య సమాచారాలను సైతం సంఘమిత్ర సభ్యులు తమకు తెలియజేయడం లేదని ధ్వజమెత్తారు. సింగిల్‌విండో ఛైర్మన్ పామూరు శ్రీనివాసులు మాట్లాడుతూ రూ.90 లక్షల రూపాయల మేరకు వున్న బంగారు రుణాలను రూ.3.5 కోట్ల రూపాయల మేరకు పంపి ణీ చేయడం జరిగిందన్నారు. ఉపాధి ఎపిఓ గుణశేఖర్ మాట్లాడుతూ జలధార ద్వారా ఉపాధి నిధులతో చెరువులు, సప్లై ఛానెళ్ళు పూడికతీత పనులు చేపడుతున్నామన్నారు. వ్యవసాయ అధికారిణి స్వర్ణలత మాట్లాడుతూ రైతులు మామిడి కాయలను పక్వానికి వచ్చిన అనంతరం కోత కోయాలని, ఖరీఫ్‌లో వేరుసెనగ పంట వేసే విస్తీర్ణం బట్టి విత్తనాలు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ నీలకంఠేశ్వర్‌రెడ్డి, తహసిల్దారు శ్రావన్‌కుమార్, ఎంపిటిసీలు సుభాషిణి, శివలింగం, జ్యోతి, వైస్ ఎంపిపి కోదండన్, సింగిల్‌విండో అధ్యక్షుడు పామూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు

బంగారుపాళ్యం, మే 20 ప్రభాతవార్త:

బంగారుపాళ్యం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్లు సిడిపిఓ వినూతశ్రీ కోరారు. ప్రాజెక్ట్ పరిధిలోని బంగారుపాళ్యం మండలంలోని మడుపోలూరు అంగన్‌వాడీ కార్యకర్త(ఓసి), హెల్పర్లు(వజ్రాలపురం) వితంతుమహిళ(బేరిపల్లి బిసిడి), గడ్డంవారిపల్లి(ఎస్టీ), చంద్రశేఖర్‌పురం(ఓసి), బందార్లపల్లి(బిసిఎ), యాదమరి మండలం పత్రపల్లి బీసీబి, పాచిగుంట బిసి డి, కె.కొత్తూరు ఓసి, మంగదానపల్లి బిసి బి, 70 కొత్తపల్లి ఓసి, సిఆర్ కండ్రిగ ఓసి వర్గాలకు చెందిన వారు దరఖాస్తులు చేసుకోవాలని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు.

## అంతర్జాతీయ స్థాయికి సాఫ్ట్‌బాల్ క్రీడ
### - సాఫ్ట్ బాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పి.షణ్ముగం

చిత్తూరు, మే 20 ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన సాఫ్ట్‌బాల్ క్రీడాకారులను గుర్తించి వారికి మెరుగైన శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ లక్ష్యమని అసోసియేష్ గౌరవ అధ్యక్షుడు పి.షణ్ముగం అన్నారు. చిత్తూరు పివికెఎన్ డిగ్రీ కళాశాల మైదానంలో బుధవారం చిత్తూరు, తమిళనాడు సేలం జట్ల మధ్య సాఫ్ట్‌బాల్ పోటీలు హోరాహోరిగా జరిగాయి. ఈ పోటీల్లో అండర్-14 బాలుర విభాగంలో చిత్తూరు జట్టు ఒక పాయింట్ తేడాతో సేలం జట్టుపై విజయం సాధించగా, అండర్-17 బాలికల విభాగంలో సైతం చిత్తూరు జట్లు సేలం జట్టుపై రెండు పాయింట్ల తేడాతో విజయం సాధించింది. అలాగే అండర్-19 బాలుర విభాగంలో సేలం జట్టు చిత్తూరు జట్టుపై ఒక పాయింట్ తేడాతో విజయం సాధించింది. ఈ సందర్భంగా రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు షణ్ముగం మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్‌క్యాంప్‌లో భాగంగా సాఫ్ట్‌బాల్ క్రీడాకారులకు గత 20 రోజులుగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిలు లోకేష్, రమేష్, దేవా, తమిళనాడు సేలం జిల్లా కోచ్‌లు నవీన్‌రాజు, కుమారవేలు, జయప్రకాష్, ధరణి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు

తవణంపల్లి, మే 20 ప్రభాతవార్త:

ఐరాల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా వున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఐరాల ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ నిర్మల తెలిపారు. ఈ మేరకు ప్రాజెక్టు పరిధిలోని తవణంపల్లి, ఐరాల, పూతలపట్టు మండలాల్లో 18 పోస్టులు ఖాళీగా వున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 28వ తేదీలోపు సిపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

## ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం

పలమనేరు, మే 20, ప్రభాతవార్త:




పెట్రోలు, డీజల్ ధరలు పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజల నడ్డివిరుస్తోందని సిపిఐ నాయకులు ఆరోపించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి శివారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి 5 రాష్టాల ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజల్ ధరలు పెంచారని ఆరోపించారు. అంబానీ, ఆదానీల కోరిక మేరకు కార్పొరేట్ కంపెనీలకు ఆదాయం దోచి పెడుతున్నారని విమర్శించారు. ఇంధనం పొదుపు చేయాలని పిలుపు ఇచ్చిన ప్రధానమంత్రి విమానాల్లో రోజుకో దేశం తిరుగుతూ ఖజానాకు చిల్లులు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముగ్గురు పిల్లలను కంటే రూ.3 వేలు ఇస్తామని ప్రజలను రెచ్చగొడతున్నారని ఆరోపించారు. చంద్రబాబుకు చిత్త శుద్ధి ఉంటే ఒక హెక్టారు భూమి, కుటుంబ పోషణకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు చెన్నకేశవులు, రమేష్, సంజయ్, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

వి.కోట, మే 20 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఏడుచుట్ల కోట సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు.స్థానికుల కథనం మేరకు వివరాలు నాయకనేరి కొత్తూరుకు చెందిన యువరాజ్ (35) ద్విచక్ర వాహనంలో వి.కోటకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు ఏడుచుట్ల కోట్ల వద్ద నడిచి వెళ్తున్న మురుగేష్ (40) అడ్డు రావడంతో ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో మురుగేష్, యువరాజులు ఇద్దరు క్రింద పడడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు చికిత్స నిమిత్తం ఇద్దరిని 108 వాహనంలో వి.కోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వీరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కుప్పం మెడికల్ కళాశాలకు తరలించారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## మెడికల్ షాపుల బంద్

చిత్తూరు, మే 20 ప్రభాతవార్త:

మెడికల్ షాపుల యాజమానులు తమ డిమాండ్ల పరిష్కారం కోసం బుధవారం జిల్లా వ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ నిర్వహించారు. మెడికల్ షాపుల యాజమానులు జిల్లా వ్యాప్తంగా బుధవారం నిర్వహించిన మెడికల్ షాపుల బంద్ పాక్షికంగా విజయవంతం అయ్యింది. పలు మందుల కంపెనీలు ఆన్‌లైన్‌లో తక్కువ ధరలకు మందులను విక్రయిస్తుండటం, పలు కార్పొరేట్ సంస్థలు మందులను అధిక డిస్కౌంట్‌లకు వినియోగదారులకు అందిస్తుండటంను నిరసిస్తూ జిల్లా వ్యాప్తంగా మెడికల్ షాపులు బంద్‌ను పాటించాయి. ఈ సందర్భంగా జిల్లా మెడికల్ షాపుల యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ మందుల కంపెనీలు డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండానే వినియోగదారులకు తక్కువ ధరలకు మందులు ఆన్‌లైన్‌లో అందిస్తుండటంతో మెడికల్ షాపుల యాజమానులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం చర్యలు తీసుకుని కార్పొరేట్ కంపెనీలు ఆన్‌లైన్ వ్యాపారంను నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### పెనుమూరులో

మండల కేంద్రం పెనుమూరులో బుధవారం మెడికల్ షాపుల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ షాపుల యాజమానులు పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించి అనంతరం ఎంపిడిఓ నీలకంఠేశ్వర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్పొరేట్ కంపెనీలు ఆన్‌లైన్‌లో తక్కువ ధరలకు మందులు విక్రయిస్తుండటంతో మెడికల్ షాపుల వ్యాపారం దివాళా తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మెడికల్ షాపుల సంఘ అధ్యక్షుడు భాస్కర్‌శెట్టి, సభ్యులు మునికృష్ణ, హరి, సుబ్రమణ్యంశెట్టి, మురళీరెడ్డి, యోగా సోమశేఖర్, ఉగ్రాణంపల్లి నాగరాజా, శాతంబాకం నరేంద్ర, అపోలో మెడికల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓపికి వచ్చే ప్రతి పేషెంట్‌కు ఆబ ఐడి క్రియేట్
### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి

చిత్తూరు, మే 20 ప్రభాతవార్త:



జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చికిత్స నిమిత్తం ఓపికి వచ్చే రోగులందరికీ తప్పనిసరిగా ఆబ ఐడి క్రియేట్ చేసి కేసిడికి అనుసంధానం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి అన్నారు. డిఎంహెచ్‌ఓ కార్యాలయంలో బుధవారం డిఎంహెచ్‌ఓ డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రొగ్రాం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎంహెచ్‌ఓ డాక్టర్ నాగ శశిభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రొగ్రాం అధికారులు ప్రతి రోజు అన్ని కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ అన్ని రకాల యాప్‌ల నందు వివరాలను అప్‌డేట్ చేయించాలన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంజీవని కార్యక్రమంలో ఓపికి వచ్చే వారందరికి తప్పనిసరిగా ఆబ ఐడి క్రియేట్ చేసి కేసిడికి అనుసంధానం చేయాలన్నారు. దీని ద్వారా పేషెంట్లకు భవిష్యత్తులో చికిత్స సులభం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంను క్షేత్ర స్థాయిలో వంద శాతం పూర్తి చేసి ప్రజల నుండి మన్ననలు పొందాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ వెంకటప్రసాద్, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ ప్రవీణ, డాక్టర్ అనిల్, డాక్టర్ గిరి, డాక్టర్ నవీన్, జార్జి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సతీమణి శాంతమ్మ మృతికి ఎమ్మెల్యే గురజాల నివాళి

గుడిపాల, మే 20 ప్రభాతవార్త:



చిత్తూరు మాజీ ఎమ్మెల్యే, దివంగత శ్రీనివాసులు నాయుడు సతీమణి, గుడిపాల మాజీ జడ్పీటిసీ బాలాజీనాయుడు తల్లి శాంతమ్మ మృతికి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు నివాళులు అర్పించారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులునాయుడు సతీమణి శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ క్రమంలో శాంతమ్మ కర్మక్రియలు బుధవారం కట్టకిందపల్లి గ్రామంలో జరిగాయి. ఈ కర్మక్రియలకు హాజరైన ఎమ్మెల్యే గురజాల ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమె కుటుంబసభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోళ్ళ హరిప్రసాద్ చౌదరి, చిత్తూరు మాజీ డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, తెలుగుదేశం సీనియర్ నాయకులు కాజూరు బాలాజీ, నాయకులు సురేష్, మోహన్, శింబు, పార్టీ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 25న మండల మీట్

గుడిపాల, మే 20 ప్రభాతవార్త:

గుడిపాల ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశ హాలులో ఈ నెల 25వ తేదీ ఉదయం 10.30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి గోళ్ళ హరిప్రసాద్ చౌదరి అధ్యక్షతన జరుగుతుందని ఎంపిడిఓ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసీలు, మండల అధికారులు, కో-ఆప్షన్ సభ్యులు, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు హాజరు కావాలని ఆయన కోరారు.

## రేపు వేము ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ మేళా
### - ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్

చిత్తూరు, మే 20 ప్రభాతవార్త:

పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని పూతలపట్టు మండలం చిత్తూరు-తిరుపతి రహదారిలోని వేము ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం భారీ జాబ్ మేళా జరుగనుందని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ పేర్కొన్నారు. జాబ్ మేళా బ్రోచర్‌ను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో వున్న ఉద్యోగార్థులను గుర్తించి వారికి జాబ్ మేళా సమాచారం చేరవేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో 50కి పైగా ప్రముఖ కంపెనీలు హాజరు కానున్నాయని, టెన్త్ క్లాస్ పాస్ లేదా ఫెయిల్ అయిన అభ్యర్థుల నుండి పై స్థాయి చదువు పూర్తి చేసుకున్న అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చునన్నారు. అభ్యర్థులు 18-35 సంవత్సరాల మధ్య వయసు కలిగి వుండాలన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు 84658 30771 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి, నైపుణ్యాధికారిణి పద్మజ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గుణశేఖర్‌రెడ్డి, వేము కళాశాల ప్రతినిధులు, స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

కాణిపాకం, మే 20 ప్రభాతవార్త:



ప్రముఖ సినీ హిరో జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం కాణిపాకంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు అగరంపల్లి సినిమా థియేటర్ వద్ద జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం, మజ్జిగ పంపిణీ, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల సంఘ నాయకులు పవన్, హనీష్, సతీష్, ఉమాపతి, సాయి, రవి, రాకేష్, బాలు, తులసీ, వాసు, గురు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నాక్యాంటీన్‌లలో ఎంఎల్‌ఏ భోజనం

శ్రీకాళహస్తి,మే 20 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలో అమలు జరుగుతున్న ప్రభుత్వ పథకాల అమలుపై శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా స్వర్ణముఖి నది వద్ద ఏర్పాటు చేసిన అన్నాక్యాంటిన్,ఆర్‌టిసి బస్టాండు వద్ద ఏర్పాటు చేసినక్యాంటిన్‌ను ఆయన తనిఖీ చేసారు.ఈస ందర్భంగా ఇక్కడ సరఫరా చేస్తున్న భోజనాన్నిఎంఎల్‌ఏ రుచి చూసారు.ఈసందర్భంగా భక్తులతోమమేకమయ్యారు. ముఖ్యంగా స్వర్ణముఖి నది వద్ద ఉన్నఅన్నా క్యాంటిన్ శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఆకస్మికంగా తనిఖీ చేసామన్నారు. పోరుగు రాష్టాల నుంచి వచ్చే వారు తక్కువ ఖర్చుతో అందించే పేదల భోజనాలు చక్కగా ఉన్నాయన్నారు. తమిళనాడు నుంచి వచ్చిన భక్తులు అమ్మా క్యాంటిన్‌కన్నా బాగుందని ఎంఎల్‌ఏకు సూచించారు. కాగా అనంతపురం జిల్లా, కడపజిల్లా, రేపల్లే, ఒడిస్సా, తిరుచ్చి నుంచి భక్తులు ఎంతో సంతృప్తిగా భోజనం చేస్తున్నట్లు ఎంఎల్‌ఏ వివరించారు. అయితే పుణ్యక్షేత్రంలో అన్నా క్యాంటిన్‌లు పేదలు, భక్తులకు సదుపాయంగా ఉన్నాయన్నారు. రాబోవు రోజుల్లో రేణిగుంటలో కూడా ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నట్లు ఎంఎల్‌ఏ సుదీర్‌రెడ్డి వివరించారు.ఈ ఆకస్మిక తనిఖీలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్‌నాయుడు, రావిళ్ళమునిరాజానాయుడు, కంఠా రమేష్; తాటిపర్తి రవీంద్రనాధ్‌రెడ్డి, కన్నలి ప్రతాప్‌రెడ్డి దుర్గా ప్రసాద్, బషీర్, వినయ్,గోపినాధ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఎల్‌ఏ

శ్రీకాళహస్తి రూరల్,మే 20 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామనగర్ లోనిమోడల్ ప్రాథమిక పాఠశాలను బుధవారం శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసారు. మోడల్ పాఠశాల పని తీరుతో పాటు ఇక్కడ విద్యార్థుల స్థితి గతులతో పాటు అక్కడ ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పరిశీలించారు.ఇక్కడ విద్యార్థులకు అందిస్తున్న భోజన వసతిని పరిశీలించారు.వారితో కూర్చొని భోజనం రుచి చూసారు. ఇక్కడ భవనాల పరిస్థితిని పరిశీలించారు.అభివృద్ధి పనులకు సంబంధించి విద్యాశాఖాధికారులతో చర్చించారు. విద్యార్థులకుఎ లాంటి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చి దిద్దుటకు చర్యలు తీసుకోవాలన్నారు.ఆయనతో పాటు విద్యాశాఖాధికారి భువనేశ్వరి, గుర్రప్ప,జనార్ధన్‌రెడ్డి, సుబ్బయ్య,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.వేసవి సెలవుల్లో కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు హాజరుకావటం శాసనసభ్యుడు పరిశీలించటం కొసమెరుపు

## జనసేన..లోకి..కొట్టే నరేష్..

శ్రీకాళహస్తి మే 20 ప్రభాతవార్త



జనసేన పార్టీలో మాజీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొట్టే సోమశేఖర్ కుమారుడు వైసీపీ పట్టణ యువత అధ్యక్షులు కొట్టే నరేష్ దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ సమక్షంలో తన అనుచరులతో కలిసి గురువారం చేరనున్నారు.పట్టణంలోని దక్షిణ కైలాస్ నగర్‌లో వున్న జనసేన కార్యాలయంలో కొట్టే నరేష్ వైసీపీని వీడి జనసేనలో చేరనున్నారని సమాచారం. ఈ సందర్భంగా కొట్టే నరేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పవన్ కళ్యాణ్ ఆశయాలకు, ఆయన సిద్ధాంతాలకు అనుగుణంగా జనం కోసం జనసేన పార్టీలో ఆయనతో కలిసి పని చేయాలన్న తపనతో పార్టీలో చేరుతున్నట్టు ఆయన తెలిపారు.

## పెంచిన పెట్రోలు డీజిల్, గ్యాస్ తగ్గించాలి



శ్రీకాళహస్తి రూరల్ మే 20 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి రూరల్ మండలం ముళ్ళపూడి ఎస్టీ కాలనీలో శాఖ కార్యదర్శి బత్తెమ్మ ఆధ్వర్యంలో పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలపై నిరసన సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేపట్టారు ముఖ్య అతిథులుగా సిపిఐ నాయకులు మించల శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పదే పదే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచుతూ కార్మికుల నడ్డి విరిసే విధంగా పెంచుతూ పోతున్నారని పెంచిన ధరలను తగ్గించాలని ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు. పెంచిన ధరలను తగ్గించాలని లేకుంటే మరింత ఆందోళన కార్యక్రమాలు చేపట్టామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టి.మనీ బత్తేమ్మ సీనయ్య,కాంతమ్మ, నాగభూషణమ్మ, చెంచమ్మ, లత విజయ,సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జూ.. ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి మే 20 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన పురస్కరించుకొని శ్రీకాళహస్తి ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో 43వ జన్మదినం సందర్భంగా 43 కేజీల కేక్ కటింగ్ చేసారు. శ్రీకాళహస్తి జూని యర్ ఎన్టీఆర్ అభిమాని ఊరందరు బాలాజీ జూనియర్ ఎన్టీఆర్ మీద అభిమానంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీకాళహస్తి దేవస్థానం కి వచ్చే భక్తులకు 1000 మజ్జిగ ప్యాకెట్లు, శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు అమర్నాథ్ రెడ్డి, గోపి ,తొండు ప్రవీణ్, మురారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాక్టికల్ పరీక్షలకు ఎస్వీయూ విద్యార్థులకు మరో అవకాశం

తిరుపతి విద్య మే 20 ప్రభాత వార్త

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ (ఎస్వీయూ) పరిధిలోని డిగ్రీ ఇయర్ ప్యాటర్న్ విధానంలో ప్రాక్టికల్ పరీక్షల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు యూనివర్సిటీ మరో అవకాశం కల్పించింది. ఈ మేరకు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ రాజమాణిక్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూన్ 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు తిరుపతిలోని ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పరీక్షలకు హాజరుకావాలని సూచించారు. పరీక్షలకు సంబంధించిన పూర్తి వివరాలు యూనివర్సిటీ అధికారిక విభాగాల ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.ప్రాక్టికల్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు ఇది చివరి అవకాశమని, అందువల్ల నిర్లక్ష్యం చేయకుండా సమయానికి హాజరుకావాలని అధికారులు సూచించారు.

## పరుశురామేశ్వరునికి ఆరుద్ర పూజలు

ఏర్పేడు,మే 20 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం గుడిమల్లంలో వెలసిన అనందవల్లి సమేత పరశురామేశ్వరునికి బుధవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేకపూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయాన్ని ఇటీవల కుంబాభిషేకం నిర్వహించారు. ఆలయానికి కొత్తదనాన్ని ఆపాదించారు. గుడిమల్లం ఆలయానికిమహర్ధశ కల్పించుటకు స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పట్టుదలగా ఉన్నారు. విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈనేపథ్యంలో ఇక్కడి ఆలయంలో స్వామి అమ్మవార్లకు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ బత్తలగిరి నాయుడు, ఆలయ ఇఓ మునిశేఖర్, అర్చకులు వంశీకృష్ణల పర్యవేక్షణలో నిర్వహించిన అలంకారాలు భక్తుల్ని ఆకట్టుకున్నాయి.

## సంబరాలు వద్దు:సామాజిక కార్యక్రమాలు చేయండి

ఎంఎల్‌ఏ

శ్రీకాళహస్తి, మే 20 ప్రభాతవార్త

జన్మదిన సందర్భంగా హంగామాలు,సంబరాలు అంటూ హల్ చల్ చేయవద్దని సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వా లని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం ఓ పత్రికా ప్రకటనలో ఆయన ఇలా తెలిపారు.ఈ నెల 22న తన జన్మదినం సందర్భంగా ప్రజలు,అభిమానులు, పార్టీ నాయకులు,కార్యకర్తల ఆశీస్సులు ఎంతో ముఖ్య మన్నారు.మీ ఆదరాభిమానాలు ఎల్లప్పుడు తనకు శ్రీరామరక్షగా ఉండాలని కోరారు. అయితే భారత దేశ ప్రధాని నరేంద్రమోదీ జీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ఎటువంటి హంగామా, హోర్డింగ్‌లు, బాణ సంచా కాల్చటం వంటి పనులతో ఖర్చులు పెట్టవద్దన్నారు. ఓ ప్రజా ప్రతినిధిగా మీ అభిమానం తనకు ఎంతో ముఖ్యమని అయితే ఈ అభిమానం కేక్‌కటింగ్‌లు భారీ వేడుకల రూపంలో కాకుండా రక్తదానశిబిరాలు లేదా ఎపేదలకు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తే తనకు సంతృప్తి నిస్తుందని పిలుపు నిచ్చారు.

## కరెంటు బిల్లులు తడిసి మోపెడు: నిత్యం వృధా

కమిషనర్

శ్రీకాళహస్తి,మే 20 ప్రభాతవార్త




శ్రీకాళహస్తి పురపాలకసంఘ మంచినీటి కొళాయిల్లో మంచినీరు వృధా చేయటమే కాకుండా కొందరు వీధి కొళాయిలను తమ సొంతానికి వాడుకోవటం,అక్కడే కూర్చొని బట్టలు ఉతకటం కొందరు ఆటోలను శుభ్రం చేసుకునేందుకు వాడుకుంటు న్నారని కమిషనర్ భవాని ప్రసాద్ వివరణ ఇచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పురపాలసంఘం పరిధిలో వ్యక్తిగత మంచినీరుస రఫరా చేయు కొళాయిలు 8,232 ఉన్నాయి వీటికి మంచినీరు సరఫరా చేయటానికి మున్సిపాలిటి ఏటా పన్ను డిమాండ్ రూ.2,74,98,025లు ఉండగా. వసూలు అయిన పన్నుమొత్తం రూ.1,52,98,978లు అని వివరించారు. అయితే మున్సిపాలిటి పట్టణ ప్రజలకు నీటి సరఫరా కోసం ఏటా సుమారు రూ.3కోట్లు కరెంటు బిల్లులు చెల్లిస్తున్నామని వివరించారు. అయితే ప్రజలు చెల్లించే నీటి పన్నుకు కరెంటు చార్జీలకు పొంతన కుదరటం లేదన్నారు.. దాంతో కరెంటు విభాగానికి కోట్లు బకాయి పడిపోతున్నామని కాబట్టి కఠిన చర్యలు తీసుకోక తప్పటం లేదన్నారు. ప్రజలకు ఉపయోగపడని కొళాయిలను బంద్‌చేస్తున్నట్లు వివరించారు.పబ్లిక్ కొళాయిలు దుర్వినియోగం అవుతున్నందువల్ల మున్సిపల్ యాక్టు 1965 ప్రకారం కనెక్షన్లను తొలగించటం జరుగుతుందన్నారు.సంవత్సరం రూ.వెయ్యి లోపల గల ఇంటి పన్ను చెల్లిస్తున్న వారికి అమృత పథకం ద్వారా రూ.200లు చెల్లిస్తే కనెక్షన్ ఇస్తామన్నారు.శ్రీకాళహస్తిలో అనధికారిక కనెక్షన్లు 2వేలు ఉన్నాయన్నారు. వీటిని 10రోజులు లోపల స్థానిక సచివాలయం నందు అమినిటి కార్యదర్శిని సంప్రదించి సంబంధిత డాక్యుమెంట్లు ప్రోడ్యూస్ చేసి కొళాయి కనెక్షన్‌ను రెగ్యూలర్ చేసుకోవచ్చునన్నారు.పురపాలకసంఘం మంచినీటి పైప్‌లైన్ ఉన్న ప్రాంతంల నందు పబ్లిక్‌కొళాయిలును తొలగించుటకు పట్టణ ప్రజలు పురపాలకసంఘంతో సహకరించాలని కోరారు.పబ్లిక్ కొళాయిలను దుర్వినియోగం చేయకుండా కాపాడాలని కోరారు.

## చిలకా వారి కండ్రిగలో గంగమ్మ జాతర

తొట్టంబేడు,మే 20 ప్రభాతవార్త



తొట్టంబేడు మండలంలోని చిలకా వారి కండ్రిగలో బుధవారం గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేసవి కాలం గ్రామాల్లో గంగమ్మ జాతరలు,పొంగళ్ల సంబరాలుచోటు చేసుకు న్నాయి. ఈనేపథ్యంలో తొట్టంబేడు మండలంలోని గ్రామాల్లో భారీ ఎత్తున జాతర సంబరాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపద్యంలో బుధవారం పట్టణ పొలిమేరల్లోని చిలకా వారి కండ్రిగలో గంగమ్మ జాతరను నిర్వహించారు. మంగళవారం రాత్రి నుంచి అమ్మవారిని ముస్తాబు చేసి గ్రామంలో సంబరాలు జరిపారు. ఊరేగింపులతో ఆనందోత్సాహాలతో గడిపారు. బుదవారం ఉదయం నుంచి అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటున్నారు.ఈ నేపథ్యంలో మాజీ శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి సతీమణి బియ్యపు వాణి తన సహచరులతో గంగమ్మకుసారె అందించారు. వారికి మండలాధ్యక్షురాలు ఉన్నం నిర్మలమ్మ, ఉమ్మడి చిత్తూరుజిల్లాల ప్రధానకార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు స్వాగతం పలికారు.వారితో పాటు మండల పార్టీ అధ్యక్షుడుకోగిలిసుబ్రమణ్యం, చెంగల్‌రాయులు, రమేష్, సురేష్, గిరిబాబు, గోపాల్,శ్రీరాములురెడ్డి, గిరిరెడ్డి, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## వైభవంగా వడమాలపేట గంగజాతర

వడమాలపేట, మే 20 ప్రభాతవార్త:



వడమాలపేట గంగజాతర బుధవారం వైభవంగా జరిగింది. వేకువ జామున కుమ్మరివారి ఇంటినుంచి సారె తీసుకువచ్చి మట్టితో తయారు చేసిన గంగమ్మ ప్రతిమను గ్రామంలోని అన్ని వీధుల్లోఊరేగించారు. ఈ సందర్భంగా స్థానికులు కర్పూర హారతులు, జంతువులను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం బస్టాండ్‌కూడలిలో ప్రతిష్టించారు. స్థానికులే కాక చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వడమాలపేటలోని అమ్మవారిని దర్శించుకున్నారు. రాత్రికుంభం వేసి దున్నపోతును బలి ఇచ్చారు. గ్రామంలో పొలి తిరిగి గంగమ్మ ప్రతిమను జలములో కలిపారు. గంగజాతర సందర్భంగా ట్రాఫిక్‌ను మళ్లించిన పోలీసులు శాంతిభద్రతలకు ఆటంకం కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.

గంగమ్మను దర్శించిన గాలి భానుప్రకాష్ నగరి ఎమ్మెల్యేగాలి భానుప్రకాష్‌బుధవారం వడమాలపేటలో గంగమ్మ తల్లిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. టీడీపీ నాయకులు ధనంజయలునాయుడు, దాము యాదవ్, శివరాయల్, రాధాకృష్ణ, పోకూరు బాబు, వెంకటరమణ, అంజేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జూనియర్ ఎన్‌టీఆర్ జన్మదినవేడుకలు

సత్యవేడు, మే 20 ప్రభాతవార్త:



సత్యవేడు మండలం మదనంబేడు గ్రామంలో నడుస్తున్న అనాథశ్రమంలో మండల జూనియర్ ఎన్‌టీఆర్ అసోసియేషన్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో జూనియర్ ఎన్‌టీఆర్ జన్మదిన వేడుకలను అనాథశ్రమ పిల్లల మధ్య ఘనంగా జరుపుకున్నారు. బుధవారం ఎన్‌టీఆర్‌జన్మదినాన్ని పురస్కరించుకుని ఎన్‌టీఆర్ అసోసియేషన్ అభిమానులు పృథ్విరాజ్, శీను, కిరణ్, సాయి, మహేష్, మౌలి, టెంకరు సాయి, హరికృష్ణ, విష్ణు, మగీ, జయకుమార్ తదితరులు పిల్లలు మధ్య కేకులు కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో అనాథశ్రమ నిర్వాహకులకు జూనియర్ ఎన్‌టీఆర్ అసోసియేషన్ ఫ్యాన్స్ మిక్సీ పరికరాన్ని వితరణ చేశారు. ఇదే గాక పిల్లల భోజనం వసతి కోసం ప్రతి నెల రెండు బస్తాల బియ్యాన్ని నిత్యావసర వస్తువులను అందిస్తామని ఎన్‌టీఆర్ ఫ్యాన్స్ హామీ ఇచ్చారు. అనంతరం ఎన్‌టీఆర్ అసోసియేషన్ అభిమానులు సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలకు వెళ్లి పలువురు రోగులకు, గర్భిణీలకు రొట్టె, పండ్లను పంపిణీ చేశారు. అలాగే పంచాయతీ పారిశుధ్య కార్మికులకు రొట్టె, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వాస్పత్రి వైద్యాధికారి సుహాయల్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ నిర్వహణపై నేషనల్ మజ్దూరు యూనియన్ నిరసన

సత్యవేడు, మే 20 ప్రభాతవార్త:



సత్యవేడు మండలం ఆర్టీసీ డిపోలో నేషనల్ మజ్దూరు యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 20,21 తేదీలల్లో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలోభాగంగా మొదటి రోజు ఉద్యోగులు ఎర్ర బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు. అనంతరం డిపో అధ్యక్షుడు కోటబాబు ఆధ్వర్యంలో డిపో గేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో అధ్యక్షుడు బాబు మాట్లాడుతూ ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీ ద్వారానే నడపాలని, ప్రైవేటీకరణను వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. స్త్రీశక్తి ప్రయాణికులకు టికెట్ లేకుండా ఉండే విధంగా అమలు పరచాలని డిమాండ్ చేశారు. అలాగే కొత్త ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేయాలని, స్త్రీ శక్తి పథకం వల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, డీఏ, పీఆర్సీ బకాయిలు చెల్లించి ఐఆర్ ప్రకటించి పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమం లోసుధాకర్,నరేష్, వెంకటేష్, మహమ్మద్, బాషా, కుప్పయ్య, మునిరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీల సమస్యలను పరిష్కరించండి

కేవీబీ పురం, మే 20 ప్రభాతవార్త:




మండల కేంద్రంలోని సచివాలయం వద్ద బుధవారం సీఐటీయూ ప్రాంతీయ కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలు ధర్నా చేపట్టారు. ఉపాధిహామీ కూలీలకు వెళ్లే ప్రతి ఒక్కరు వారి సమస్యలను రావలసిన బాకీల గురించి సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి అంకయ్యకి వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీ వేతనం గతంలో రాసుకుంటున్న కార్మికులకు వెంటనే బకాయిలు చెల్లించాలని, అలాగే మస్టర్లు పేస్ యాప్‌రద్దు చేయాలని, మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం ప్రకారం ఆర్థికంగా వెనుకబడిన ప్రతి కుటుంబంలో పనికల్పిస్తూ, తాగునీరు సదుపాయం దాంతో పాటు వారి యొక్క ఆరోగ్య భద్రత కల్పించి పని ప్రదేశాల్లో ఉపాధిహామీ కూలీలు చేస్తున్న వారికి ఈ యొక్క వేసవిలో డిహైడ్రేట్ కాకుండా షామేను వంటివి వేయించాలని డిమాండ్ చేశారు. మెడికల్ కిట్టు సదుపాయం ఇస్తూ ఉపాధిహామీ కార్మికులకు పనిముట్లు ఇప్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జున్ రెడ్డి కుటుంబానికి చెవిరెడ్డి జ్ఞానేష్ రెడ్డి పరామర్శ

రామచంద్రాపురం, మే 20 ప్రభాతవార్త:



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాదూరు అర్జున్ రెడ్డి కుటుంబాన్ని వైసిపి నేత చెవిరెడ్డి జ్ఞానేష్ రెడ్డి బుధవారం పరామర్శించారు. అర్జున్ రెడ్డి కుమారుడు పునీత్ రెడ్డి (07) చంద్రగిరి మండలం, ఏ.రంగంపేటలో విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన సంఘటన పాఠకులకు విదితమే. పునీత్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏవి బ్రహానందరెడ్డి, వైసిపి నాయకులు మురగయ్య, యశ్వంత్ రెడ్డి, సెంథిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్స్ సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగంలో చికిత్స విజయవంతం

తిరుపతి హెల్త్, మే 20 ప్రభాతవార్త

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ నందు అరుదైన చికిత్సను విజయవంతంగా నిర్వహించారని మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగపు ప్రొఫెసర్ డా. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ గుంటూరు జిల్లా, దుగ్గిరాలకు చెందిన తుల్లిమిల్లి వంశీ (22) అనే పేషంట్ స్విమ్స్ ఆసుపత్రికి 19వ తేది రావడం జరిగింది. సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగపు వైద్యులు పరీక్షలు నిర్వహించి ఇతనికి యాక్టివ్ పాన్ కోలైటీస్‌తో కూడిన క్రోన్స్ వ్యాధి వున్నట్టు నిర్ధారణ అయ్యిందని, పేషంట్‌కు 10 సైకిల్స్ ఇన్ ఫ్లిక్సిమాబ్ థెరపీ అవసరమని తెలిపారు. ఒక సైకిల్ యొక్క ఖర్చు దాదాపు 75,000 రూపాయలని, 10 సైకిల్స్ అయ్యే మొత్తం ఖర్చు దాదాపు 7,50,000 రూపాయిలు (ఏడు లక్షల యాభై వేలు) అని తెలియజేశారు. ఈ మొత్తాన్ని టిటిడి ప్రాణదాన పథకం ద్వారా పేషంటుకు ఉచితంగా అందిస్తారని తెలియజేశారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగాధిపతి డా. శివరామ క్రిష్ణ మాట్లాడుతూ స్విమ్స్ సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగం ఆధ్వర్యంలో అరుదైన, అత్యంత క్లిష్టమైన ఆపరేషన్లు నైపుణ్యమైన వైద్యులచే విజయవంతం నిర్వహిస్తున్నామని, ఇటువంటి ఆపరేషన్లు డా. ఎన్.టి.ఆర్. వైద్య సేవ ట్రస్టు, టిటిడి ప్రాణదానం పథకాల ద్వారా ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పేషెంట్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఈ చికిత్స కోసం టి.టి.డి. ప్రాణదానం ట్రస్టు ద్వారా 7.50,000 రూపాయిలు (ఏడు లక్షల యాభై వేలు) పూర్తిగా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, మాకు ఆర్థికసాయం అందించిన టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుకి, ఇఒ ఎం. రవిచంద్రకి, జెఇఒ డా. శరత్‌కి, స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్‌కి సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బంగారం ధరలు పెరగడంతో...చోరీల ముప్పు!



సూళ్లూరుపేట, మే 20 ప్రభాతవార్త: మార్కెట్లో బంగారం ధరలు భారీగా పెరగడంతో దొంగలకు ఇవి సులభమైన లక్ష్యాలుగా మారాయని, ఈ నేపథ్యంలో బంగారు దుకాణాల యజమానులు, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూళ్ళూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. మురళీకృష్ణ సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు ఆంధ్ర, తమిళనాడు అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన సూళ్ళూరుపేట, తడ పరిసరాల్లో చోరీల నివారణకు, ప్రజల ఆస్తుల రక్షణకు పోలీస్ శాఖ తీసుకుంటున్న ముందస్తు భద్రతా చర్యలను ఆయన వివరించారు. సరిహద్దు ప్రాంతం కావడంతో ఇతర రాష్ట్రాల దొంగల ముఠాల కదలికలు ఉండే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా సూళ్ళూరుపేట పరిసరాల్లోని ఆలయాలకు వచ్చే భక్తులు, మహిళలు తమ బంగారు ఆభరణాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే తడ, శ్రీసిటీ పారిశ్రామిక ప్రాంతాల్లోని వివిధ పరిశ్రమలకు షిఫ్టుల వారీగా డ్యూటీలకు వెళ్లి వచ్చే కార్మికులు, ఉద్యోగులు రాత్రి సమయాల్లో ప్రయాణించేటప్పుడు స్వీయ రక్షణ చర్యలు పాటించాలని కోరారు. ప్రతి బంగారు దుకాణంలో నాణ్యమైన సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసి, కనీసం 90 రోజుల ఫుటేజ్ బ్యాకప్ ఉండేలా చూడాలని అన్నారు. దుకాణాలకు ఆధునిక అలారం సిస్టమ్స్, సెన్సార్ డోర్లు, ఫైర్ సేఫ్టీ పరికరాలను అమర్చుకోవడంతో పాటు రాత్రి వేళల్లో సమర్థులైన సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలని చెప్పారు. సరిహద్దు దాటి వచ్చే అంతరాష్ట్ర ముఠాల కదలికలపై నిఘా ఉంచేందుకు చెక్ పోస్టుల వద్ద తనిఖీలను ముమ్మరం చేశామని సీఐ తెలిపారు. వ్యాపారస్తులు, ప్రజలు తమ పరిసరాల్లో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు గమనించిన తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని సీఐ మురళీకృష్ణప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## సూళ్లూరుపేట ఆర్టీసీ డిపోలో డిమాండ్స్ డే



సూళ్లూరుపేట, మే 20 ప్రభాతవార్త: నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో నందుగేట్ మీటింగ్ నిర్వహించి డిమాండ్స్ డే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. డిపో సెక్రటరీ ఎం.శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు యూనియన్ నాయకులు మాట్లాడుతూవిద్యుత్ బస్సులను సంస్థద్వారా కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితో నిర్వహించాలని డిమాండ్ చేశారు. స్త్రీశక్తి బస్సుల్లో జీరో టికెట్ల విధానానికి స్వస్తి పలికి, మిగతా ప్రయాణికుల టిక్కెట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్టీసీ కార్మికులకు పాత వైద్య విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. ప్రయాణికులకు సరిపడా కొత్త బస్సులను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిపో అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ షాజహాన్, జిల్లా నాయకులు సుబ్రమణ్యం, సీనియర్ నాయకులు డి.పాలయ్య జాయింట్ సెక్రటరీ శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ ఎమ్మెస్ మన్యం, ఆనంద్. కన్వీనర్ రమణయ్య, చెల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కురుగొండ్ల



వెంకటగిరి, మే 20 ప్రభాతవార్త: పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణం మున్సిపల్ కార్యాలయంలో 19 మందికి 11 లక్షల 24 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. రాజకీయ పార్టీలతో పని లేకుండా అర్హులైన వారందరికీ సీఎం సహాయ నిధి చెక్కులను ఇస్తున్నట్లు తెలిపారు. ఆస్పత్రుల లో వైద్యం చేసుకుని నగదు చెల్లించి ఉంటే దరఖాస్తు చేసుకుంటే వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులనిస్తున్నట్లు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదని తెలిపారు. జడ్పీ ఉన్నత పాఠశాల స్థలం ఆక్రమించేందుకు సహకరించిన అప్పటి తహసిల్దార్‌పై క్రిమినల్ చర్యలు కూడా తీసుకున్నట్లు తెలిపారు. ఉషోదయ ప్రభుత్వ కళాశాల స్థలాన్ని గతంలో విక్రయించడం వల్ల విద్యార్థులు ఎంతగానో నష్టపోయినట్టు తెలిపారు. తాను ప్రభుత్వ స్థలాలను కాపాడేందుకు 2009 నుండి గట్టిగా ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. పట్టణంలో రోడ్లు ఇరువైపులా ఆక్రమణలు చేపట్టే వారిపై కూడా చర్యలు తీసుకుంటామ న్నారు. ఇప్పటికే ఆక్రమణలు తొలగించే కార్యక్రమం చేసినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి ఏలేశ్వరం రామచంద్ర నాయుడు, నాయకులు మురళి గౌడ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో 493వ నేత్రదానం



సూళ్లూరుపేట, మే 20 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలోని ఆచార్య భరద్వాజ సేవా సంస్థకు బుధవారం 493వ నేత్రదానం అందింది.గమళ్ళ వీధికి చెందినకల్లేటి సుబ్బమ్మ (80)మృతి చెందడంతో కుటుంబ సభ్యుల అంగీకారంతో ఆమె నేత్రాల నుంచి కార్నియాలను సేకరించి చెన్నై శంకర్ నేత్రాలయంకు పంపారు. ఈ కార్యక్రమంలో ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేటలో మెడికల్ షాపుల బంద్



సూళ్లూరుపేట, మే 20 ప్రభాతవార్త: ఆల్ ఇండి యా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ పిలుపు మేరకు సూళ్లూరుపేటలోని మెడికల్ షాప్ యాజమా న్యులందరూ షాపులు మూసివేసి బుధవారం బంద్ పాటించారు. సూళ్లూరుపేట తహసిల్దార్ కార్యాలయం నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలోని వివిధ అధికారుల దృష్టికి తమ సమస్యలను పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ, ఔషధ వ్యాపారం ప్రజారోగ్యానికి సంబంధించిన అనేక కీలక సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి అత్యంత ఆందోళనకర స్థాయికి చేరిందన్నారు. పెద్ద కార్పొరేట్ సంస్థలు అమలు చేస్తున్న భారీ డిస్కౌంట్ విధానాలు న్యాయమైన పోటీని దెబ్బతీస్తూ, చిన్న కెమిస్టులు వ్యాపారాన్ని కొనసాగించడం కష్టతరం చేస్తున్నాయని తెలిపారు. విషయంలో ప్రభుత్వం స్పందించి తగు న్యాయం చేయాలని కెమిస్ట్ అండ్ అసోసియేషన్ వారు విజ్ఞప్తి చేశారు.

## నెల్లిపూడిలో స్వచ్ఛ రథంను పరిశీలించిన ఎంపీడీవో

వాకాడు, మే 20 ప్రభాతవార్త: మండల పరిధిలోని నెల్లిపూడి పంచాయతీ ఎస్సీ కాలనీలో చెత్త సేకరణ కార్యక్రమంలోని స్వచ్ఛ రథంను ఎంపీడీవో ఎం. సాయిప్రసాద్ ఆకస్మికంగా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాయిప్రసాద్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలానికి స్వచ్ఛ రథం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ కార్యక్రమం లోని భాగంగా పరిశీలించాలని అన్నారు. స్వచ్ఛ రథం ద్వారా ప్లాస్టిక్, అల్యూమినియం ఇతరత్రార చెత్తను సేకరించి కావలసినటువంటి స్వచ్ఛ రథంలో ఉన్నటువంటి సరుకులను ఇస్తుందన్నారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో దేవదానం, స్థానిక ప్రజలు తదితరులు ఉన్నారు.

## వాటర్ కూలర్ ఏర్పాటు



వెంకటగిరి, మే 20 ప్రభాతవార్త : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం సంస్థ రీజనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి వాటర్ కూలర్ ను ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చల్లని నీరు అందించేందుకు చైర్మన్ సొంత డబ్బులతో వాటర్ కూలర్ ఏర్పాటు చేయించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద వాటర్ కూలర్‌ను ఏర్పాటు చేయించడంతో ప్రయాణికులు ఆశిస్తున్నారు. వేసవికాలంలో చల్లని తాగునీరు అందరికీ ఉపయోగపడుతుందని వారు సంతోషించారు.

## మెడికల్ షాపులు బంద్ విజయవంతం

వెంకటగిరి, మే 20 ప్రభాతవార్త: డిమాండ్ల సాధనకు వెంకటగిరి పట్టణంలో మెడికల్ షాపులను మూసివేసి యజమానులు నిరసన తెలిపారు. ఆన్లైన్లో మందుల విక్రయాలు నిలిపివేయాలని, కార్పొరేట్ మెడికల్ షాపులు వారు ఇష్టారాజ్యంగా మందులను తగ్గించి విక్రయిస్తున్నారని కెమిస్ట్ అండ్ డ్రాగెస్ట్ అధ్యక్షులు కొండూరు కోటేశ్వరరావు తెలిపారు. ఆన్లైన్లో మందులు ఇక్కడ వల్ల వాటిని అనేకమంది ఇబ్బందులు పాలయ్యారని వాపోయారు. మెడికల్ షాప్‌ల యజమానులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో వద్ద కార్మికుల నిరసన




వెంకటగిరి, మే 20 ప్రభాతవార్త : నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వెంకటగిరి డిపో నందు ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై డిమాండ్ డే సందర్భంగా బుధవారం మొదటి రోజు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. డిపో ప్రెసిడెంట్ వి.పూర్ణేశ్వరరావు ఆధ్వర్యంలో బ్యాడ్జీలు ధరించి, నిరసన కార్యక్రమం చేశారు. టీ విరామ సమయంలో ఉదయం ధర్నా నిర్వహించారు. విద్యుత్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్త్రీ శక్తి బస్సుల్లో సున్నా టికెట్ విధానాన్ని నిలిపివేసి మిగతా ప్రయాణికులకు సాధారణ టికెట్లు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేతన సవరణ కమిటీని నియమించి ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డిఎ బకాయిలు, లీవ్ ఎన్కాష్మెంట్‌ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమానికి డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ రజాక్, వైస్ ప్రెసిడెంట్ కె.ఆర్.బాబు, డిపో సెక్రటరీ కె.రత్నం కమిటి మెంబర్స్ కె.నాగరాజ, పి.విజయకుమార్, డి.పి.స్వామి, బి.శ్రీహరి, కె.సురేంద్ర, ఏం.చంద్రా, పి.వెంకటేశ్వర్లు, సి.హెచ్. వెంకటేశ్వర్లు, గ్యారేజ్ కార్యదర్శి కె.లక్ష్మణరావు, గ్యారేజీ కమిటి మెంబెర్స్ ఎస్.కృష్ణ, శివకుమార్, మహిళా ఉద్యోగులు సుల్తానా, రామక్క ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఓటర్ల జాబితా... సవరణ చేయాలి : బాలయ్య



వెంకటగిరి, మే 20 ప్రభాతవార్త: ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా చేయాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సేతురాశి బాలయ్య వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సూచనలతో తహసిల్దార్ కార్యాలయంలో అందజేత బూత్ ఏజట్ల పారాలలో అందజేశారు. ఓటర్ల జాబితా సవరణలో అవకతవకలు లేకుండా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్సిపి కన్వీనర్ పులి ప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు పాదులేటి దశరథరామిరెడ్డి, డక్కిలి మండల కన్వీనర్ చింతల శ్రీనివాసులురెడ్డి తదితరులు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుంచి బూత్ స్థాయి ఏజెంట్ల వివరాలను సమీకరించి ఎన్నికల అధికారులకు సమర్పించినట్లు నాయకులు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటర్ల జాబితా కీలకమని, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆరి శంకరయ్య, ఏ శ్రీనివాసరెడ్డి, సుబ్బారావు, నాయకులు, రాజారెడ్డి, కే సతీష్, బి.మల్లిరెడ్డి, చింతపట్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

## తాత్కాలిక ఉద్యోగాల కొరకు దరఖాస్తు

వెంకటగిరి, మే 20 ప్రభాతవార్త: వెంకటగిరి ఏపీఆర్జేసీ కళాశాలలో లైబ్రరియన్, ఫిజికల్ డైరెక్టర్ ఉద్యోగాల కొరకు తాత్కాలిక ప్రాతిపదిన నియమిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి తెలిపారు. ఈ నెల 30వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. అర్హతలు ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. 8712625075 సెల్ నెంబర్‌కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవాలని కోరారు.

## అండగా కూటమి ప్రభుత్వం



తడ, మే 20 ప్రభాతవార్త : చేపల వేట నిషేధ కాలంలో జీవన ఉపాధి కోల్పోయే మత్స్యకార కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకార సేవలో పథకం ద్వారా 20వేల రూపాయలు ఆర్థిక భరోసా కూటమి ప్రభుత్వం కల్పించిందని తెలుగుదేశం తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి కామిరెడ్డి మురళిరెడ్డి పేర్కొన్నారు. మత్స్యకార సోదరు సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మత్స్యకార సోదరులు ఎప్పుడు తెలుగుదేశం పార్టీ వెంటే నడుస్తున్నారని తెలియజేశారు. తిరుపతి జిల్లాలో 3,099 మత్స్యకార సోదరులకు రు.619 కోట్ల రూపాయలు వారి బ్యాంక్ అకౌంట్లో జమ అయ్యే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నగదు విడుదల చేశారని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధం కారణంగా తీవ్ర సంక్షోభం ఏర్పడిందని యుద్ధం కారణంగా, పెరిగిన రేట్లకు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీయే కారణమని వైసిపి పార్టీ ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని జిల్లా అధికార ప్రతినిధి కామిరెడ్డి మురళి రెడ్డి వైసిపి పార్టీని విమర్శించారు.

## జాతీయ రహదారుల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి -జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, మే 20 ప్రభాతవార్త : జిల్లాలో రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణ పనులు, భూసేకరణ, ఏపీఐఐసీ పరిశ్రమల ప్రాజెక్టులు, పట్టాదారు పాసు బుక్ పంపిణి, మ్యుటేషన్, రీ-సర్వే, పి జి ఆర్ ఎస్, సెన్సెస్ తదితర అంశాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను ప్రణాళికాబద్ధంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల పనులు, వైజాగ్-చెన్నై కారిడార్ పైప్‌లైన్ పనులు, ఏపీఐఐసీ పరిశ్రమల అభివృద్ధి, దుగ్గరాజపట్నం ప్రాజెక్టు, ఏడీబీ రోడ్లు, శ్రీ సిటీ, ఎల్‌జీ ఫేజ్-1,2, స్పేస్ సిటీ ఫేజ్-1,2,3,4, నాయుడుపేట ఫేజ్-2, వానెల్లూరు, పాగలి తదితర ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పెండింగ్ భూ సమస్యలు మరియు పట్టాదారు పాసు బుక్ పంపిణి, మ్యుటేషన్, రీ-సర్వే, సెన్సెస్ తదితర అంశాల పురోగతిపై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సిటీ, ఏపీఐఐసీ పరిధిలోని ఎల్‌జీ ఫేజ్-1,2,3, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, నాయుడుపేట ఫేజ్-2, వానెల్లూరు, పాగలి తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కోర్టు కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వెబ్‌ల్యాండ్‌కు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు. జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణ మరియు అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. వైజాగ్-చెన్నై కారిడార్ పైప్‌లైన్ పనులు, నడికుడి-శ్రీకాళహస్తి, ఏర్పేడు-పూడి, గుమ్మడిపూండి-గూడూరు, గూడూరు- రేణిగుంట, తిరుపతి-కాట్పాడి, అర్కోణం- రేణిగుంట రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నాయుడు పేట- రేణిగుంట, రేణిగుంట-కడప, రేణిగుంట-చెన్నై రహదారి విస్తరణ పనులు, ఆరు లైన్ల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని పేర్కొన్నారు. సాగరమాల పథకం కింద చేపడుతున్న ప్యాకేజీ-2,3,4 జాతీయ రహదారి పనులు నాణ్యతతో పూర్తి కావాలని, రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓలను ఆదేశించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఫారెస్ట్, జలవనరుల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ-5, ఏడీబీ రోడ్ల పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు.జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పట్టాదారు పాసు బుక్ పంపిణి కార్యక్రమాన్ని వేగవంతం చేసి అర్హులైన రైతులకు త్వరితగతిన అందజేయాలని సూచించారు. మ్యుటేషన్ దరఖాస్తులను నిర్దేశిత గడువులోపు పరిశీలించి పారదర్శకంగా పరిష్కరించాలని తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సమయానికి సేవలు అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.రీ-సర్వే కార్యక్రమంలో గ్రామ స్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. భూసరిహద్దుల నిర్ధారణ, రికార్డుల సవరణ, సాంకేతిక అంశాలపై క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అయిన శిబిళి ద్వారా వచ్చిన వినతులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఫిర్యాదును సకాలంలో పరిశీలించి నాణ్యమైన పరిష్కారం చూపాలని, పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణకు సంబంధించిన కేసుల్లో రైతులు, భూయజమానులతో సమన్వయం పాటిస్తూ చట్టపరమైన ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. పరిహారం చెల్లింపులు, అవార్డు ప్రక్రియలు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సెన్సెస్ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యంతో నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో డేటా సేకరణలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత సిబ్బందికి తగిన మార్గదర్శకాలు అందించాలని సూచించారు. స్వీయ గణన, గృహ గణన కార్యక్రమాలను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రతి అంశంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరు పేట ఆర్డీఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, రోజ్‌మాండ్, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్, శ్రీ సిటీ లీగల్ అడ్వైజర్ భాను, సంబంధిత తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సెక్షన్ అధికారులు భాస్కర్, శివప్రసాద్, భూసేకరణ విభాగ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబుకు ఘన స్వాగతం.. సాదర వీడ్కోలు



శాంతిపురం, మే 20 ప్రభాతవార్త: ఒక్కరోజు పర్యటన నిమిత్తం కుప్పం విచ్చేసిన సిఎం చంద్రబాబునాయుడు దంపతులకు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ఘనస్వాగతం,సాదర వీడ్కోలు పలికారు. ఉదయం 10.45 గంటలకు సిఎం చంద్రబాబునాయుడు హెలికాప్టర్‌లో మండలంలోని తుమ్మిశి వద్ద ఉన్న హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడ సిఎం చంద్రబాబుకు ప్రభుత్వవిప్, కడ పిఎసి చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు ఎ ంపి దగ్గుమళ్ల ప్రసాద్ రావు,జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, మదనపల్లిఎమ్మెల్యే షాజహాన్ బాషా, టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం తదితరులు ఘనస్వాగతం పలికారు. అనంతరం సిఎం చంద్రబాబునాయుడు శివపురం వద్ద ఉన్న తమ స్వగృహం వద్దకు చేరుకున్నారు. అక్కడ కొంతసేపు విశ్రాంతి అనంతరం సిఎం చంద్రబాబునాయుడు దంపతులు కుప్పంలోని శ్రీ తిరుపతి గంగమ్మ జాతరకు రోడ్డు మార్గంలో వెళ్లారు. అక్కడనుంచి వచ్చి మధ్యాహ్నం 2.45గంటలకు తుమ్మిశి హెలిప్యాడ్ నుంచి హెలికాప్టర్‌లో బెంగళూరుకు బయలుదేరారు.

## ఎర్రచందనం ముద్దాయిపై పీడీ యాక్ట్

### ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్న టాస్క్ ఫోర్స్

తిరుపతి, మే 20 ప్రభాతవార్త: ఎర్రచందనం అక్రమ రవాణాకు చెందిన పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్న తమిళనాడు కు చెందిన రామకృష్ణన్ ముత్తు ఎలియాస్ రామకృష్ణపై టాస్క్ ఫోర్స్ అధికారులు పీడీ యాక్ట్ అమలు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ అమలులో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎఎస్పీ జె.కులశేఖర్ మార్గనిర్దేశకత్వంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధించడమే కాకుండా, ఎక్కువ కేసుల్లో ఎర్రచందనం అక్రమ రవాణా వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్ కు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్‌లు అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా తమిళనాడుకు చెందిన ముద్దాయి రామకృష్ణన్ ముత్తు ఎలియాస్ రామకృష్ణపై పీడీ యాక్ట్ అమలుకు టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు సిఫారసు చేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేట్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ వీరిపై పీడీ యాక్ట్ అమలుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇతను ఎర్రచందనం కొల్లగొట్టడుతూ, వన్య మృగాల చట్టాలను ఉల్లంఘించి నేరాలు చేస్తూ ప్రజాజీవనానికి అటంకం కలిగిస్తున్నట్లు గుర్తించారు. ఇతనిపై ఏడు ఎర్రచందనం కేసులు ఉండగా, టాస్క్ ఫోర్స్ లో నాలుగు, సుండుపల్లి, కలికిరి పోలీసు స్టేషన్లతో పాటు,పీలేరు ఫ్లయ్యింగ్ స్క్వాడ్ లో ఒక కేసు ఉంది. పీడీ యాక్ట్ అమలులో భాగంగా నిందితులను కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధకంలో భాగంగా పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనుకాడబోమని టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ శ్రీనివాస్ హెచ్చరించారు. ఎర్రచందనం కేసుల్లో ఇప్పటికే అనేక మందికి శిక్షలు పడ్డాయని గుర్తు చేశారు. యువత ఎర్రచందనం అక్రమ రవాణాకు ప్రయత్నించి వారి భవిష్యత్తును పాడు చేసుకోవద్దని చెప్పారు. స్మగ్లర్లకు శిక్ష పడటంతో పాటు వారి ఆస్తులు కూడా జప్తు చేసుకో పడతాయని తెలియజేసారు.

## శివయ్య హుండీ ఆదాయం రూ.2.45కోట్లు



శ్రీకాళహస్తి,మే 20 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరుని హుండీ ల్లో భక్తులు సమర్పించిన కానుకలను బుధవారం ఆలయ ఇఓ బికె వెంకటేశులు పర్యవేక్షణలో లెక్కించారు. 40రోజులకు గాను రూ.2కోట్లు 45లక్షల 83వేల 984లు వచ్చినట్లు ఇఓ ప్రకటించారు. హుండీల లెక్కింపును మందుకొట్టు మండపం వద్ద ఏర్పాటు చేసారు.కాగా నాణ్యాలు రూ.9లక్షల 91 వేలు 815లు వచ్చినట్లు తెలిపారు. విదేశీ కరెన్సీ 92నోట్లు వచ్చినట్లు వివరించారు. మొక్కులు తతీర్చుకునేభక్తులు 84 గ్రాముల బంగారు నగలను సమర్పించారు. కాగా వెండి నాగపడగల రూపంలో 829కిలోలు వచ్చినట్లు తెలిపారు. ఈ లెక్కింపుల్లో ఇఓతోపాటు డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి తిరుపతి జిల్లా దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ ఫణీంద్ర, ఇఇ శ్రీనివాసులు రాజు,డిఇఇ శ్రీనివాసులురెడ్డి ఎఇఓలు హేమామాలిని,లోకేష్‌రెడ్డి, సూపరింటెండెంట్స్ నాగభూషణం యాదవ్, శ్రీహరి, విజయసారధి పాలకమండలి సభ్యులు గుర్రప్పశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## 28నుండి నారాయణవనం కళ్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి: టిటిడి ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా నారాయణవనంలోని కల్యాణవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 28 నుండి జూన్ 5 వరకు జరగనున్నాయి. నారాయణవనంలోని పద్మావతి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లు, కరపత్రాలను బుధవారం ఉదయం టిటిడి ఇఓ ముద్దాడ రవిచంద్ర ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలకు ముందు ఈనెల 24న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, 27న అంకురార్పణం, జూన్ 4న దివ్య కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బ్రహ్మోత్సవాలకు సాంప్రదాయం, సంస్కృతి, ఆధ్యాత్మిక సమ్మేళనంగా ఏర్పాట్లు చేపట్టాలని, భక్తులకు సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేపట్టేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

### భలే రుచిగా ఉన్నాయి

## రోడ్డుపై ఆగి...తాటి ముంజలు తిన్న సిఎం దంపతులు



కుప్పం, మే 20 ప్రభాతవార్త: సిఎం చంద్రబాబునాయుడు దంపతులు కుప్పం పర్యటనలో భాగంగా రోడ్డుపై ఆగి తాటి ముంజలు తిని కల్లుగీత కార్మికులను ఆశ్చర్యంలో ముంచెత్తారు. బుధవారం సిఎం చంద్రబాబు నాయుడు, సిఎం సతీమణి నారా భువనేశ్వరి కుప్పంలో జరుగుతున్న శ్రీ తిరుపతి గంగమ్మ జాతరకు హాజరై అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం శివపురం వద్ద ఉన్న తమ స్వగృహంకు కారులో బయల్దేరారు. మార్గమధ్యంలో తంజం కొటాలు గ్రామం వద్ద రోడ్డుపై కల్లుగీత కార్మికులు తాటి ముంజలు విక్రయిస్తుండగా సిఎం చంద్రబాబునాయుడు తన కాన్వాయ్‌ను రోడ్డు పక్కన ఆపి, అనంతరం సిఎం దంపతులు కార్మికుల వద్దకు వెళ్లి తాటి ముంజలు తీసి ఇవ్వండి రుచి చూస్తాం అని అడిగారు. దీంతో కార్మికులు తాటి ముంజలు సిఎం దంపతులకు అందించారు. ఈసందర్భంగా వారితో సిఎం చంద్రబాబునాయుడు కాసేపు ఆత్మీయంగా సంభాషించారు. కార్యక్రమంలో ప్రభుత్వవిప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్‌చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు పాల్గొన్నారు. కాగా కల్తీలేదు, కార్బైడ్‌లేదు, పురుగుమందుల గోల లేదు, మా కుప్పం ప్రజల మనస్సుల్లాంటి స్వచ్ఛమైన, చల్లనైన తాటిముంజలు రోడ్డు పక్కన ఆగి తింటుంటే ఎంతో హాయిగా ఉంది.మన గ్రామీణ ఆహార ఉత్పత్తులను మించింది ఏముంటుందని సిఎం చంద్రబాబు నాయుడు తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

## మెడికల్‌షాపుల బంద్

పుత్తూరు రూరల్, మే 20 ప్రభాతవార్త:




దేశవ్యాప్తంగా ఔషధ వ్యాపారులకు ఎదురవుతున్న సమస్యలు, కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా పుత్తూరు పట్టణంలోని మెడికల్‌షాపులు బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచే పట్టణంలోని పలు ఔషధ దుకాణాలు మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో ప్రజలు మందుల కొనుగోలుకు ఇబ్బందులు పడ్డారు. మెడికల్ షాపుల యజమానులు, ఔషధ వ్యాపారులు సంఘటితంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. చేతుల్లో ప్లేకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ ప్రధాన వీధుల గుండా తహసీల్దార్ కార్యాలయం వరకు వెళ్లారు. అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఔషధ వ్యాపారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. వ్యాపారులు మాట్లాడుతూ ఆన్‌లైన్ మందుల విక్రయాలను నిలిపివేయాలని కోరారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా నాణ్యమైన మందుల విక్రయాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ బంద్‌కు పుత్తూరు పట్టణంలోని మెడికల్ షాపులు మద్దతు తెలిపినట్టు సంఘ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మెడికల్ షాపుల యజమానులు, ఔషధ వ్యాపారులు పాల్గొన్నారు.

## తొరూరు గంగమ్మజాతరలో ఎమ్మెల్యే

పుత్తూరు రూరల్, మే 20 ప్రభాతవార్త:



పుత్తూరు మున్సిపాలిటీ చెర్లోపల్లి గంగమ్మజాతరలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే పుత్తూరు మండలంలోని తొరూరు, కొత్త తిమ్మాపురం గ్రామాల్లో జరిగిన గ్రామ జాతర మహోత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## యాలి వాహనంపై సదాశివేశ్వరుడు

పుత్తూరు రూరల్, మే 20 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణంలోని కార్వేటినగరం రోడ్డులో వెలసిన శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా బుధవారం రాత్రి స్వామి, అమ్మవార్లు ప్రత్యేక పుష్పాలతో, విద్యుత్ అలంకరణలతో మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. ఉదయం, సాయంత్రం ఆలయంలోని మూల ఉత్సవ విగ్రహాలకు ఆలయ ఆవరణలో ఉన్న పరివార దేవతలుకూడా అభిషేకాలు, అలంకరణలు అర్చనలు చేశారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి విశేష పూజలు చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు అందించారు.

## చెర్లోపల్లి గంగజాతరలో మాజీమంత్రి రోజా

పుత్తూరు రూరల్, మే 20 ప్రభాతవార్త:



పుత్తూరు మున్సిపాలిటీ చెర్లోపల్లి గ్రామంలో వైభవంగా గంగమ్మజాతర మహోత్సవం సందర్భంగా బుధవారం మాజీమంత్రి రోజా గ్రామంలో పాల్గొని అమ్మవారికి కర్పూర హారతులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే గ్రామంలోని వైసీపీ నాయకుల నివాసాలకు వెళ్లి జాతర శుభాకాంక్షలు తెలియజేస్తూ వారితో కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. కార్యక్రమంలో చెర్లోపల్లి మాజీ కౌన్సిలర్ జ్యోతి ఈశ్వరయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేవీబీ పురంలో మెడికల్ షాపులు బంద్

కేవీబీ పురం, మే 20 ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా ఔషధ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలకు నిరసనగా కేవీబీ పురంలో బుధవారం మెడికల్ షాపులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. అనంతరం వ్యాపారులు ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు. ఆన్‌లైన్ మందుల విక్రయాలను నియంత్రించాలని, చిన్న మెడికల్ షాపుల మనుగడుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మెడికల్‌షాపుల యజమానులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రులకు పూర్వవిద్యార్థుల ఆర్థికసాయం

పాకాల, మే 20 ప్రభాతవార్త

పాకాల మండలం దామలచెరువులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 1985 - 86 సంవత్సరం



తమతో పాటు పదోతరగతి చదువుకొని ప్రస్తుతం ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న గుండ్లపల్లిలోని సుబ్రహ్మణ్యంశెట్టి, పదిపుట్లబైలు పంచాయతీ పెరుమాళ్ల గుడిపల్లిలోని సురేంద్రను బుధవారం పూర్వ విద్యార్థుల బృందం ప్రతినిధులు కలిసి ఆత్మీయతను పంచుకున్నారు. తమ సంఘీభావాన్ని తెలియజేయడంతో పాటు వైద్య ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సాయాన్ని వారికి అందజేశారు. చాలా కాలం తరువాత చిన్ననాటి మిత్రులు కలవడం ఆనందంగా ఉందని మిత్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ పూర్వ విద్యార్థుల సంఘ సమన్వయకర్త పత్తిపాటి దేవరాజులు నాయుడు, ప్రతినిధులు వలపల సుధాకర్ నాయుడు, మధుసూదన్, విజయకుమార్, కరుణాకర్ రెడ్డి, బాబ్జీ, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## బడి పిలుస్తోంది కార్యక్రమంపై విశేష స్పందన

కేవీబీ పురం, మే 20 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు మండల విద్యాశాఖ వారి సూచనల మేరకు కేవీబీ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయుల బృందంతో బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మిపతి, రవికుమార్ సూచనల మేరకు ఈ ప్రభుత్వ బడుల్లో ఎన్‌రోల్‌మెంట్ సంఖ్యను పెంచే విధంగా డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపేడు, ఓల్లూరుపాళెం, ఒకత్తూరు, కాట్రపల్లి, మహదేవపురంగ్రామాల్లో విస్తృతంగా ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల బృందం ప్రతి ఒక్క విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యా వ్యవస్థలోని మార్పులను గురించి తెలియజేస్తూ ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోని నాణ్యతను, విద్యాబోధనను వివరించారు. 2025-26 విద్యాసంవత్సరంలోని పదో తరగతి, ఇంటర్ మార్కులు ఉన్నత ప్రస్థానాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలు విద్యలో వెనుకబాట లేవని, ప్రస్తుతం ప్రైవేటు పాఠశాల కంటే ముందంజలో ఉన్నామని పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించే విధంగా సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకుఎలాంటి మౌలిక వసతులు ఇస్తుందని, తదితర కార్యక్రమా లు, శిక్షణలు ఇస్తున్నారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యూ మాక్స్ కుంపు కార్యక్రమం రద్దు

శ్రీకాళహస్తి మే 20 ప్రభాతవార్త



ఈనెల 31వ తేదీ న్యూ మాక్స్ కుంపు అసోసియేషన్ తలపెట్టిన కార్యక్రమం తాత్కాలికంగా కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా వేయడం జరిగింది అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎం.ఎన్.రవికుమార్, నేషనల్ ప్రెసిడెంట్ ఎస్పీ కె.రాజాసికామని చరవాణి ద్వారా తెలియజేశారు. ఈ మేరకు తిరుపతి జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకున్న పై కార్యక్రమం వాయిదా వేస్తూ త్వరలో తేదీలు తెలియజేస్తామని పట్టణ అధ్యక్షులు వి నాగేశ్వరరావు, కార్యదర్శి దర్గా సయ్యద్ బాబా ఫరీద్, న్యాయవాది గుమ్మల్ల రాజేశ్వరరావు,గరికపాటి రమేష్ బాబు, ఆర్.సూర్యకుమార్, కమిటీ సభ్యులు కే ఉదయభాస్కర్,షేక్ బాబ్జాన్ ఒక ప్రకటనలో తెలిపినారు.

## శివభక్తులకు శీతల పానీయాలు

శ్రీకాళహస్తి మే 20 ప్రభాతవార్త



నిప్పుల కొలిమిలోనూ ముక్కంటి భక్తులకు బుధవారం శీతల పానీయాలను అందించారు. భక్తుల సేవలో సంఘ సేవకులు యల్లంపాటి కోటేశ్వర బాబు శీతల పానీయాలను పంపిణీ చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఈనెల 19 నుండి 25 వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వాతావరణ కేంద్రం హెచ్చరిక జారీ నేపథ్యంలో..! ..దక్షిణ కాశికా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనానికి విచ్చేసిన భక్తులకు, పాదచారులకు , ఎండ వేడిమి నుండి ఉపశమనం కోసం బుధవారం "చల్లటి మజ్జిగ పంపిణీ" కార్యక్రమం చేసామన్నారు.

## గిరిజన సాధికారతే లక్ష్యం

– జన్ భాగీదారి కార్యక్రమం ద్వారా ప్రతి కుటుంబానికి సంక్షేమ సేవలు



శ్రీకాళహస్తి రూరల్ మే 20 ప్రభాతవార్త

గిరిజన ప్రాంతాలలో నివసిస్తున్న ప్రత్యేకంగా వెనుకబడిన గిరిజన తెగలు ఇతర గిరిజన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమగ్ర అవగాహన కల్పించి, వంద శాతం ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో 18 నుండి 25 వరకు దేశవ్యాప్తంగా"జన్ భాగీదారి - సబ్సే దూర్, సబ్సే పెహ్లే" కార్యక్రమం నిర్వహించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా పరిధిలో గిరిజన జనాభా అధికంగా ఉన్న మూడు మండలాలలోని మూడు గ్రామాలు డి ఎ జె యు ఏ కార్యక్రమం కింద ఎంపిక చేయబడ్డాయి. శ్రీకాళహస్తి మండలంలోని మేలచూరు గ్రామంలో తేది మంగళవారం నిర్వహించిన కార్యక్రమం ద్వారా గిరిజన కుటుంబాలకు అవసరమైన ప్రభుత్వ సేవలు, ధృవపత్రాలు సంక్షేమ పథకాల ప్రయోజనాలను వంద శాతం అందించేందుకు చర్యలు తీసుకోబడ్డాయి.ఈ కార్యక్రమంలో భాగంగా ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఆరోగ్య కార్డులు, కిసాన్ క్రెడిట్ కార్డులు, కుల ధృవీకరణ పత్రాలు మరియు సికిల్ సెల్ అనీమియా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. అలాగే గ్రామంలో ఆధార్ క్యాంపు మరియు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయబడ్డాయి.జన్ భాగీదారి కార్యక్రమం ద్వారా పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజా భాగస్వామ్యం పెంపొందించి గిరిజన సమాజ సాధికారత సాధించడమే ప్రధాన లక్ష్యమని గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. మేలచూరు గ్రామంలో ర్యాలీ కూడా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, పీఎంయూ సిబ్బంది, ఎంపీడీఓ, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆధార్ ఆపరేటర్లు, ప్రగతి, నవ జీవన్‌స్వచ్ఛందసంస్థలప్రతినిధులు,అంగన్వాడిటీచరు,ఆశా,లోకల్ నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## కస్టమర్లపై దురుసు ప్రవర్తన

శ్రీకాళహస్తి మే 20 ప్రభాతవా ర్త



శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్నశరవణ భవన్ " హోటల్ నందు భోజనం తయారీ, వడ్డింపు విషయం లో జరిగిన హోటల్ యాజమాన్యం నిర్లక్ష్యం వలన తల్లి, పిల్లలు కు అస్వస్థత గురయ్యారు వివరాలు ఇలా ఉన్నాయి కోదూరు ఆదినారాయణ ఆయన ఫ్యామిలీ కలిసి శ్రీకాళహస్తి దర్శనార్థం వచ్చి, తిరుగు ప్రయాణం లో రైల్వే స్టేషన్ సమీపంలో గల శరవణ భవన్ హోటల్ నందు భోజనం చేశామని, అయితే అక్కడ. భోజనంలో అన్ని టేబుల్స్ నందు నెయ్యికి బదులు వంట నూనె ఉంచడం వలన యాత్రికులు తెలియక నెయ్యి అనుకోని వేసుకోవడం వల్ల స్వల్ప అస్వస్థతకు గురికావడం జరిగినది. దీనిపైన మేనేజ్మెంట్ వారితో విచారించగా మేము గత పది సంవత్సరాల నుంచి అదే ఇస్తున్నాము. మేం ఇంతే అని సమాధానం చెప్పడం జరిగింది.. దీనికి తోడు ఓనర్ ని ప్రశ్నిస్తున్న సమయంలో స్వీపర్సు వంట చేసే మహిళలు ఓనర్ తరఫున యాత్రికుల మీదికి ఎదురు దాడి చేయడం జరిగింది. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. దక్షిణ కైలాసంగా పేరుందిన శ్రీకాళహస్తి సమీపంలో ఉన్న హోటల్స్ లో దాదాపు ఇదేవిధంగా జరుగుతున్నది భక్తులు ఆవేదన చెందుతున్నారు ఫుడ్ సేఫ్టీ అధికారులు హోటల్స్ మీద దృష్టి సారిస్తే బాగుంటుందని భక్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పూర్తి విచారణ జరిపి తక్షణమే హోటలను ఆపదల చేయాలని కోరడమైనది.

## కొత్తవీరాపురం గ్రామంలో ఘనంగా గంగమ్మ జాతర

ఏర్పేడు, మే 20 ప్రభాతవార్త



ఏర్పేడు మండలం కొత్తవీరాపురం గ్రామంలో గంగమ్మ జాతర వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మద్దూరు వెంకటముని రెడ్డి అమ్మవారికి పొన్నారి దంతులను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకట మునిరెడ్డితో పాటు రామదాసు, రంగయ్య, సుబ్రహ్మణ్యం, బంగారయ్య, జై కుమార్, గాండ్ల గిరి, నంబాక చంగల్ రాయలు, మద్దూరు మున స్వామి, కంచల గణేష్ గ్రామ పెద్దలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా గ్రామంలో సందడి నెలకొనగా, గ్రామ ప్రజలు భక్తిపూర్వకంగా వేడుకలలో పాల్గొన్నారు.

## టీటీడీ ఇంటర్ ప్రవేశాలకు పెరిగిన డిమాండ్

### జూన్ 3 వరకు దరఖాస్తుల స్వీకరణ కొనసాగింపు

### గత ఏడాదితో పోలిస్తే ఈసారి తీవ్ర పోటీ అవకాశం

తిరుపతి విద్య, మే 20 ప్రభాతవార్త

తిరుపతిలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్వీ జూనియర్ కళాశాల, శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఈ ఏడాది భారీ స్థాయిలో దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. మొత్తం 1750 సీట్లకు ఇప్పటికే 30 వేలకుపైగా దరఖాస్తులు రావడం విద్యార్థుల్లో ఉన్న ఆసక్తిని స్పష్టంగా చూపిస్తోంది. ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ఈనెల 6వ తేదీ నుంచి ప్రారంభమై జూన్ 3వ తేదీ వరకు కొనసాగుతుందని టీటీడీ విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.టీటీడీ డీఈఓ వెంకట సునీలు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రవేశ నోటిఫికేషన్ ఇంకా విడుదల కాకపోవడంతో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అధిక సంఖ్యలో టీటీడీ కళాశాలలకు దరఖాస్తు చేస్తున్నారని తెలిపారు. నాణ్యమైన విద్య, క్రమశిక్షణ, మంచి ఫలితాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉండటంతో ప్రతి ఏడాది టీటీడీ కళాశాలలకు ప్రత్యేక గుర్తింపు ఉంటోందన్నారు.ఎస్వీ జూనియర్ కళాశాలలో అన్ని గ్రూపులు కలిపి 792 సీట్లు అందుబాటులో ఉండగా ఇప్పటి వరకు 4,881 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారు. అయితే ఒక విద్యార్థి రెండు లేదా మూడు గ్రూపులకు దరఖాస్తు చేయడంతో మొత్తం అప్లికేషన్ల సంఖ్య 11,534కు చేరింది. మరోవైపు శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో 968 సీట్లు ఉండగా 8,318 మంది విద్యార్థినులు దరఖాస్తు చేశారు. పలువురు ఒకటి కంటే ఎక్కువ గ్రూపులకు దరఖాస్తు చేయడంతో మొత్తం అప్లికేషన్ల సంఖ్య 19,376గా నమోదైంది.ఈ ఏడాది గతంతో పోలిస్తే ప్రవేశాల కోసం పోటీ మరింత పెరిగిందని అధికారులు పేర్కొన్నారు. మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పించనున్న నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆసక్తి నెలకొంది. చివరి తేదీ సమీపిస్తున్న కొద్దీ దరఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# తిరుపతి డివిజన్

## ప్రతి కార్యకర్త తెలుగుదేశం సభ్యుడే: సంబరాలు జరుపుకోవాలి: ఎంఎల్‌ఏ

శ్రీకాళహస్తి మే 20 ప్రభాతవార్త



ప్రతి తెలుగుదేశం కార్యకర్త, ద్వితీయ శ్రేణి నాయకులు కుటుంబసభ్యులే అని వారి జన్మదిన సంబరాలను అందరూకలసి జరుపుకోవాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో కిషోర్ చేత కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మిన్నల్ రవి, కామేష్ యాదవ్, యం.ఉమేష్ రావు, యం.సుబ్బయ్య, వజ్రం కిషోర్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శివభక్తులకు ఓఆర్‌ఎస్ పంపిణి

శ్రీకాళహస్తి,మే 20 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వస్తున్న శివభక్తులకు రాష్ట్ర దేవాదాయశాఖ ఆదేశాలతో బుధవారం శీతల పానీయాలను అందించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బికె వవెంకటేశులు పర్యవేక్షణలో ఓఆర్‌ఎస్‌ను అందించారు.శ్రీకాళహస్తిలో ఎండ తీవ్ర 46డిగ్రీలు దాటినట్లు గుర్తించారు. వాతారణ శాఖ హెచ్చరికలు దేవాదాయశాఖ సూచనలతో మొబైల్ ఓఆర్‌ఎస్ వాటర్‌ను అందించారు.ఆలయ సిబ్బంది క్యూలైన్లలో ఉన్న భక్తులతో పాటు క్యూలైన్లలోకి వచ్చే వారికి బయటకు వెళ్ళువారికి అందించారు.వేసవి సందర్భంగా ఏర్పాట్లపై భక్తులు ప్రశంసించారు.ఈ కార్యక్రమాల్లో తిరుపతి దేవాదాయశాఖకు చెందిన ఫణీంద్ర, శానిటరీ ఇన్స్ పెక్టర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కు రూ.50వేలు విరాళం

ఎంజిఎంచే

శ్రీకాళహస్తి మే 20 ప్రభాతవార్త




ఎంజీఎం గ్రూప్స్ ఆఫ్ అధినేత రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కు 50,000 విరాళంగా అందజేసినట్టు గుడ్లూరు మయూరు బుధవారం తెలిపారు. ఈ మేరకు తిరుపతిలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో మాస్టర్ గుడ్లూరు సెయన్ మహత్ జన్మదిన పురస్కరించుకుని సమాజ సేవలో భాగంగా రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కు ఆర్థిక సహాయాన్ని విరాళంగా ప్రకటించారు. మయూర్ మాట్లాడుతూ తన కుమారుని జన్మదిన సందర్భంగా పదిమందికి సాయం చేయాలని సంకల్పంతో ఈ చిన్న సహాయం అందిస్తున్నామని అదేవిధంగా పిల్లల పుట్టినరోజు అంటే కేక్,గిఫ్టు మాత్రమే కాదు సమాజానికి మనం ఏమి తిరిగిచ్చామనే కూడా ముఖ్యమని నమ్మే వారిలో నేను ఒకడిని అన్నారు. ఈవిరాళాన్ని డాక్టర్ శ్రీహరి రావుకు అధికారికంగా అందజేశారు. రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ డాక్టర్ శ్రీహరి రావు మాట్లాడుతూ ఆడంబరాలకు పోకుండా, ప్రాణదానంతో సమానమైన రక్తనిధి సేవల కోసం విరాళం అందించడం అభినందనీయం. బాల్యం నుంచే పిల్లలలో ఇలాంటి సేవా గుణాన్ని పెంపొందిస్తున్న వారి తల్లిదండ్రులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు. . ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెకు సంపూర్ణ మద్దతు

శ్రీకాళహస్తి మే 20 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిలో మెడికల్ షాపుల బంద్ సంపూర్ణమైంది. బుధవారం అర్ధరాత్రి నుంచి మెడికల్‌షాపుల వారు బంద్‌కుపిలుపు నిచ్చారు. ఈ మేరకు శ్రీకాళహస్తిలోని షాపులన్నీ బంద్ అయ్యాయి. స్వచ్ఛందంగా మెడికల్ షాపుల మూసివేసి బుధవారం ఉదయం శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని నాలుగు మాడావీధుల్లో నిర్వహించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్లకార్డులు చేతబట్టుకొని నిరసన ర్యాలి నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఆన్‌లైన్ ఫార్మసీల ద్వారా మందుల విక్రయాలు నిర్వహిస్తూ, అధిక డిస్కౌంట్‌ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి వారి ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా అఖిల భారత కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపుమేరకు శ్రీకాళహస్తి పట్టణంలో బుధవారం అన్ని మెడికల్ షాపులు స్వచ్ఛందంగా మూసివేసి సమ్మెలో పాల్గొన్నారు. యువతకు సులభంగా మత్తు కలిగించే మందులను ఆన్‌లైన్ ద్వారా విక్రయించడం ప్రమాదకరమని, ఈఫార్మసీ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని బేరవారి మండపం నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నాలుగు మాడ వీధుల గుండా కొనసాగింది.కెమిస్టుల ఐక్యత వర్ధిల్లాలి", "ఈఫార్మసీ విధానాన్ని రద్దు చేయాలి" అంటూ సభ్యులు నినాదాలు చేశారు.ఈ సమ్మెకు మద్దతుగా చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, వివిధ వ్యాపార సంఘాల నాయకులు పాల్గొన్నారు. సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపిన సభ్యులకు శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు.

## కేవీబీ పురంలో మెడికల్ షాపులు బంద్

కేవీబీ పురం, మే 20 ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా ఔషధ వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలకు నిరసనగా కేవీబీ పురంలో బుధవారం మెడికల్ షాపులు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించారు. అనంతరం వ్యాపారులు ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు. ఆన్‌లైన్ మందుల విక్రయాలను నియంత్రించాలని, చిన్న మెడికల్ షాపుల మనుగడుకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మెడికల్‌షాపుల యజమానులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలి

**-రేణిగుంట పిఎస్ తనిఖీల్లో ఎస్పీ సుబ్బరాయుడు**



తిరుపతి/రేణిగుంట,మే 20(ప్రభాతవార్త): స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు, నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు అధికారులను ఆదేశించారు. నేర నియంత్రణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా గట్టి చర్యలు చేపట్టాలని అధికారులకు నిర్ధేశం చేశారు. రేణిగుంట పోలీస్ స్టేషన్‌ను బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, రికార్డులు, పెండింగ్ కేసులపై సమగ్ర పరిశీలించారు. ప్రజలకు భద్రతాభావం కలిగేలా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ పడకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలకు సంబంధించిన ఫిర్యాదులు, సమస్యల విషయంలో అలసత్వం ప్రదర్శించకుండా తక్షణ స్పందనతో బాధితులకు అవసరమైన సహాయం అందించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి చట్టపరమైన చర్యలు వేగవంతంగా చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## తెలుగుదేశం మరింత బలోపేతంకు చర్యలు

**- జిల్లా అధ్యక్షుడు షణ్ముగంరెడ్డికి సిఎం సూచన**



చిత్తూరు, మే 20 ప్రభాతవార్త: జిల్లాలో తెలుగుదేశం పార్టీని క్షేత్ర స్థాయి ప్రజల్లోకి తీసుకెళ్ళి మరింత బలోపేతం చేయడానికి కృషి చేయాలని జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగంరెడ్డికి సూచించారు. కుప్పంలో గంగ జాతర ఉత్సవాల్లో పాల్గొనడానికి బుధవారం కుప్పం విచ్చేసిన సిఎం నారా చంద్రబాబునాయుడుకు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరిలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిఎం నారా చంద్రబాబు నాయుడుతో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి జిల్లాలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు, క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతంకు తీసుకుంటున్న చర్యలు, ప్రజా సమస్యలు తదితర సమస్యలపై చర్చించారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుని తెలుగుదేశం పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేయాలని సిఎం చంద్రబాబు సూచించారు. అలాగే జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు, స్థానిక రాజకీయ పరిణామాలపై సిఎం నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సెల్ కార్యదర్శి బిడి లక్ష్మీపతి, కలియంబాకం నీటి సంఘం అధ్యక్షులు గాలి రమేష్‌నాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్వీయూలో ప్రకాశం పంతులుకు ఘన నివాళి

తిరుపతి విద్య, మే 20 ప్రభాత వార్త



ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 69వ వర్ధంతి సందర్భంగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా పుష్పాంజలి కార్యక్రమం నిర్వహించారు. ఎస్వీయూ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఎదురుగా జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది, నాన్‌టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొని ప్రకాశం పంతులు విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరంలో ప్రకాశం పంతులు గారు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. నిస్వార్థ సేవా భావం, ధైర్యసాహసాలు, ప్రజల పట్ల అంకితభావంతో ఆయన"ఆంధ్ర కేసరి"గా చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ తాతా నరసింహారావు, రెక్టర్ సీహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు పాల్గొన్నారు. అలాగే నాన్‌టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ గుర్రంకొండ, కార్యదర్శి నెల్లూరు సుబ్రహ్మణ్యం, కోటగారం మురళి, గురు ప్రసాద్, ముత్తు వేలు, సిరిగిరి రమేష్ తదితరులు హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమం గౌరవప్రదమైన వాతావరణంలో నిర్వహించబడగా, పాల్గొన్న వారు ప్రకాశం పంతులు సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

## ఆకాశవాణి 90 ఏళ్ల సందర్భంగా వ్యాసరచన పోటీలు

తిరుపతి విద్య మే 20 ప్రభాత వార్త

భారతీయ ప్రసార రంగంలో ఆకాశవాణి 90 ఏళ్ల సేవలను పూర్తి చేసుకున్న సందర్భంగా ఆకాశవాణి తిరుపతి కేంద్రం, వేమన విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో స్వాతంత్రం అనంతరం దేశ నిర్మాణంలో ఆకాశవాణి పాత్ర అనే అంశంపై బుధవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ పోటీలలో జూనియర్స్, సీనియర్స్, సూపర్ సీనియర్స్ విభాగాలుగా విద్యార్థులు పాల్గొన్నారు. జూనియర్స్ విభాగంలో టి. హిరన్మయి ప్రథమ బహుమతి, ఎన్. దరణిస్వర్ రెడ్డి ద్వితీయ బహుమతి, జాహ్నవి చౌదరి తృతీయ బహుమతి గెలుచుకున్నారు. సీనియర్స్ విభాగంలో పి. భూమిక ప్రథమ, ఎం. పవిత్ర రెడ్డి ద్వితీయ, టి. హేమానంద రెడ్డి తృతీయ బహుమతులు సాధించారు. సూపర్ సీనియర్ విభాగంలో డి. నేహశ్రీ ప్రథమ, కె. తులసిసాక్ష ద్వితీయ, ఆర్.ఎస్. షాలిని తృతీయ బహుమతులు అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆకాశవాణి తిరుపతి కేంద్రం సహాయ సంచాలకులు ఎం. సుధాకర్ మోహన్, వేమన విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి మల్లారపు నాగార్జున మాట్లాడుతూ సమాచార, విద్యా, వినోద రంగాల్లో ఆకాశవాణి పోషించిన విశిష్ట సేవలను గుర్తు చేశారు. అనంతరం విజేతలకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేయగా, పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ సాయి రఘునాథ్, వేమన విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు టెంకాయల దామోదరం, గురునాథం, డా. గోపాల్, జయరామయ్య, రెడ్డెప్ప, రఫీ, డా. రవీంద్ర కుమార్, డా. నెమిలేటి కిట్టన్న, ఎన్వీ రమణ ప్రసాద్, విశ్వనాథ రెడ్డి, చెస్ బాలాజీ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## డెయిరీ టెక్నాలజీ కళాశాలలో ఘనంగా కాలేజీ డే వేడుకలు



తిరుపతి విద్య మే 20 ప్రభాత వార్త

శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ ఆధ్వర్యంలోని డెయిరీ టెక్నాలజీ కళాశాలలో బుధవారం కాలేజీ డే వేడుకలు ఘనంగా నిర్వ హించారు. కార్యక్రమం ప్రారంభంలో అసోసి యేట్ డీన్ డా. జి. గంగరాజు కళాశాల వార్షిక నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చాన్సలర్ డా. జె.వి. రమణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. విశేష అతిథి పి. అల్లూరయ్య మాట్లాడుతూ నైపుణ్యంతో కూడిన విద్యను అభ్యసించడం ప్రస్తుత కాలంలో అత్యవసరమని పేర్కొన్నారు. డీన్ డెయిరీ సైన్స్ డా. కె. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆటపాటలలో చూపిన ప్రతిభను విద్యారంగంలో కూడా ప్రదర్శించాలని విద్యార్థులను కోరారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్ డా. వి. వైకుంటారావు మాట్లాడుతూ వ్యక్తిగత ఎదుగుదల, విజయ సాధనకు స్పష్టత, స్వంత ఆసక్తి, నిరంతర అభ్యాసం, నాయకత్వ లక్షణాలు, మంచి అలవాట్లు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, నాటికలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కళాశాల ఆవరణ మొత్తం విద్యార్థుల సందడి, సాంస్కృతిక ప్రదర్శనలతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్లు డా. వి. విజయగీత, డా. బి.ఎం. మంజునాథ్, డా. టి. రాజశేఖర్, ఓఎస్‌ఏ స్ఫూర్తి, జె. షాలిని, అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిషేధిత ప్రాంతాల్లో ప్లెక్సీలు ఏర్పాటు చేస్తే కఠినచర్యలు



డిప్యూటీ కమిషనర్ అమరయ్య

తిరుపతి కార్పొరేషన్, మే 20 ప్రభాతవార్త: నగరపాలక సంస్థ పరిధిలోని నిషేదిత ప్రాంతాల్లో ప్లెక్సీలు, ప్రకటన బోర్డులు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో నగరపాలక సంస్థ నుండి అనుమతి లేకుండా ఎటువంటి ప్లెక్సీలు, బ్యానర్లు కట్టకూడదని తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిదిలోని అన్ని కూడళ్లలో, రోడ్డు డివైడర్లలో, తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ వారి ఉత్తర్వుల మేరకు గరుడ వారది పైన, పిల్లర్లకు, గరుడ వారది పిల్లర్లకు మద్య గల డివైడర్లనందు, నగర పరిధిలోని అన్ని ఫుట్ పాత్‌ల పైన ప్లెక్సీలు, బ్యానర్లు కట్టుట నిషేదించామని తెలిపారు. నగర పాలక సంస్థ అనుమతి లేని వారికి ప్లెక్సీలు, బ్యానర్లు ప్రింట్ చేయకూడదని, కట్టకూడదని ప్రింటింగ్ యజమానులకు సూచించారు. నగరపాలక సంస్థ పరిదిలోని, చుట్టూ ఉన్న పంచాయతీలోని అన్ని ప్లెక్సీ ప్రింటింగ్ షాప్ ల యజమానులు, వ్యాపార వేత్తలు, రాజకీయ పార్టీల వారు నగరంలోని నిషేదిత ప్రాంతాల్లో ప్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయకుండా నగరపాలక సంస్థకు సహకరించాలని తెలిపారు. నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించి, చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని, డిప్యూటీ కమిషనర్ అమరయ్య ఆ ప్రకటనలో హెచ్చరించారు.

## భావితరాల జీవనో పాధి కోసం... మంగంపేట ముగ్గురాయిని కాపాడుకుందాం

**-ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు**



ఓబులవారిపల్లి, 20 మే ప్రభాతవార్త : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట. ముగ్గురాయిని భావితరాల జీవనోపాధి కోసం కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని. ప్రముఖ పారిశ్రామికవేత్త టీడీపీ సీనియర్ నాయకులు మాచినేని విశ్వేశ్వర నాయుడు అన్నారు. బుధవారం మండల పరిధిలోని మంగంపేట ఏపీఎండిసి ఆవరణంలో ఎక్స్పోర్ట్ ఆపండి మిల్లర్లకు అందరికి సమానంగా ఒకే రేటు పెట్టి ముగ్గురాయిని అందరికీ సమానంగా సరఫరా చేయాలని ఆయన అన్నారు. అంతేకాకుండా జిల్లా సీఐటీయూ కార్మిక నాయకులు అలాగే ఏపిఎండిసి యూనియన్ నాయకులు భారీ సంఖ్యలో అంగన్వాడి కార్యకర్తలు కార్మికులు. ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భావితరాల ప్రజల కోసం మంగంపేట నిర్వాసితుల కోసం ఏపీఎండిసి సంస్థను నమ్ముకుని జీవిస్తున్న లారీ అసోసియేషన్ యంత్రాలు సంబంధించిన ప్రజలు ముగ్గురాయిని కాపాడుకుందాం భావితరాల జీవన ఉపాధి కోసం ఉపయోగించుకుందాం అనే నినాదంతో ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంగంపేటలో తిరుపతి జిల్లా రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు రైల్వేకోడూరు సిఐ శ్రీనివాసులు పనిచేస్తున్న పలు ఉద్యోగ సిబ్బంది ధర్నాలు పాల్గొనకుండా ఎవరి పనులు వారు ఓబులవారిపల్లి ఎస్ఐ మహేష్ మంగంపేట ఏపీఎండిసి పోలీసులు గట్టి పోలీస్ బందోబస్తుఏర్పాటు చేసి ప్రశాంతంగా చేసుకున్నట్లు ఏపీ ఎంబీసీ అధికారులు తెలిపారు. కేవలం కొంతమంది మాత్రమే ఎటువంటి సమస్యలు లేకుండా నిర్వహించడం జరిగిందని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా ఏపిఎండిసి లో సంస్థలు ధర్నాలో పాల్గొన్నారు. ఏది ఏమైనా ధర్నా ప్రశాంతంగా జరిగిందని భావిస్తున్నారు

## మెడికల్ షాపుల బంద్ విజయవంతం



రైల్వేకోడూరు రూరల్, మే 20 ప్రభాతవార్త : రైల్వే కోడూరు పట్టణంలో ఉన్న మెడికల్ షాపులు బంద్ విజయవంతం అయింది. ఆన్లైన్లో అమ్మకాలను నిలిపివేయాలని కార్పొరేట్ సంస్థ అధిక డిస్కౌంట్లను నిలిపివేయాలని నకిలీ మందుల అమ్మకాన్ని నిషేధించాలని బుధవారం రైల్వేకోడూరు మెడికల్ షాపుల అసోసియేషన్ అధ్యక్షులు నార్జాల రాము తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో ఉన్న అన్ని మెడికల్ షాపుల యజమానులు బంద్ కు సహకరించడం సంతోషకరమైన విషయమని అన్నారు. అదేవిధంగా అఖిలభారత కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్టు సమాఖ్య ఆధ్వర్యంలో మెడికల్ షాపులు బంద్‌ను నిర్వహించినట్లు నార్జల రాము తెలిపారు.

## అన్నదానం...మహా పుణ్యకార్యం



చిట్వేలి, మే 20 ప్రభాతవార్త: విశేష రోజులతో పాటు,కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థం పేదల ఆకలితీర్చుతూ అన్నదానం నిర్వహించడం మహాపుణ్యకార్యమని వైసిపి సీనియర్ నాయకులు, చిట్వేలి గ్రామ మాజీ సర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మార్గోపల్లికి చెందిన సిబ్బీతి శివయ్య తన భార్య శారద రెండవ వర్ధంతి సందర్భంగా చిట్వేలి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని ఉమామహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. తదుపరి శివయ్య కుమారులు చైతన్య, యశ్వంత్, కోడలు ఉమాదేవి యాచకులకు,పారిశుద్ధ్య కార్మికులకు భోజన ప్యాకెట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో పసల రాజా, నరసింహ రాజు, మానవతా సభ్యులు పెయింటర్ పెంచలయ్య,గాల శివారెడ్డి, పంచాయతీ సిబ్బంది నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మనం చేసే రక్తదానం... ఇతరుల ప్రాణం నిలుపుతుంది




చిట్వేలి, మే 20 ప్రభాతవార్త: కృత్రిమంగా సృష్టించలేని రక్తాన్ని దానం చేయడం ఒక బృహత్తర కార్యక్రమం అని, ఇతరులకు ఆపద సమయంలో ప్రాణం నిలుపుతుందని వైద్యులు దొండ్లవాగు. చంద్ర శేఖర్, సీనియర్ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని ఏం రాచపల్లి గ్రామంలో సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. రక్తదాన గొప్పతనాన్ని వివరించారు. చక్రవర్తుల సుబ్బరాజు, పాండురాజు నరేంద్ర ఆధ్వర్యంలో నెల్లూరు రెడ్ క్రాస్ వారిచే నిర్వహించిన ఈ కార్యక్రమంలో 50 మందికి పైగా రక్తదానం చేశారు. ఇందులో పదిమంది మహిళలు పాల్గొడం విశేషం. ఆపద సమయంలో రక్తం యొక్క విలువ తెలుసుకుని, మా వంతు బాధ్యతగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు. నటుడు పుట్టినరోజున అభిమానం చాటుకుంటూ కార్యక్రమం నిర్వహించడం పట్ల నిర్వహకులను, రక్త దాతలను పలువురు అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెడికల్ షాపుల బంద్ విజయవంతం




పలమనేరు, మే 20 ప్రభాతవార్త: అఖిలభారత మెడికల్ షాపుల అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం పలమనేరులో మెడికల్ షాపుల బంద్ విజయవంతమైంది. పట్టణంలో మొత్తం 72 మెడికల్ షాపులుండగా అందరూ కలిసి ఎంబిటి రోడ్డులో ధర్నా చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ కరోనా సమయంలో మందులు ఇళ్ళ వద్దకే హోమ్ డెలివరీ ఇవ్వడానికి ఆన్‌లైన్ అమ్మకాలకు ప్రభుత్వం జిఓ నెం.22 విడుదల చేసిందన్నారు. ఐతే కరోనా లేకపోయినా ఇప్పటికీ ఆ జిఓ కొనసాగుతోందని తెలిపారు. ఈ జిఓను అడ్డం పెట్టుకొని కొంతమంది నకిలీ మందులు అంటగడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. దీనివల్ల చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. నష్టాల నుండి బయటపడడానికి నకిలీ మందులు అరికట్టడానికి ప్రభుత్వం వెంటనే జిఓను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు కిరణ్‌కుమార్, జిల్లా సెక్రటరీ రాజప్ప, కార్యదర్శి నీలకంఠ, కోశాధికారి రాము తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీనాయుడును కలిసిన టివికె ఎమ్మెల్యే



పలమనేరు, మే 20 ప్రభాతవార్త: తమిళనాడు రాష్ట్రం వేలూరు టివికె ఎమ్మెల్యే తేంద్రల్‌కుమార్ బుధవారం పలమనేరు రూరల్ వైసిపి కన్వీనర్ బాలాజీనాయుడును కలిశారు. మండిపేట కోటూరులో బాలాజీనాయుడు నివాసానికి వెళ్ళి క్షేమ సమాచారాలు విచారించారు. బాలాజీనాయుడుకు వేలూరు ఎమ్మెల్యే చిన్ననాటి స్నేహితులు. వేలూరులో ఒకే కళాశాలలో కలిసి చదువుకున్నారు. ఇటీవల ఎన్నికల సమయంలో బాలాజీనాయుడు వేలూరు వెళ్ళి టివికె పార్టీ తరపున ప్రచారం కూడా చేశారు. బాలాజీనాయుడు మాట్లాడుతూ పేద కుటుంబం నుండి వచ్చి తన స్నేహితుడు ఈ స్థాయికి చేరాడని కొనియాడారు.

**హెల్పింగ్ హ్యాండ్స్ మానవత్వం**

## అనాధ శవానికి అంత్యక్రియలు



పలమనేరు, మే 20 ప్రభాతవార్త: పలమనేరు హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ మానవత్వం చాటుకుంది. అనాధ శవానికి అంత్య క్రియలు చేసి తామున్నామని నిరూపించుకున్నారు. పలమనేరు పట్టణంలోని పెట్రోలు బంకు వద్ద రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టు మార్టం అనంతరం మార్చురీలో వుంచారు. ఐతే ఎవరూ రాక పోవడంతో బుధవారం పలమనేరు సిఐ మోహన్‌రెడ్డి మృతదేహాన్ని హెల్పింగ్ హ్యాండ్స్‌కు అప్పగించారు. హెల్పింగ్ హ్యాండ్స్ వారు మృతదేహానికి స్థానిక హిందూ సాంప్రదాయం ప్రకారం శ్మశాన వాటికలో అంత్య క్రియలు నిర్వహించారు.

## ఘనంగా జూ.ఎన్టీఆర్ జన్మదినం



పలమనేరు, మే 20 ప్రభాతవార్త: ప్రముఖ సినీ నటుడు యంగ్ టైగర్ జూ.ఎన్టీఆర్ 43వ జన్మదినం పలమనేరులో ఆయన అభిమానులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఎంబిటి రోడ్డులోని శ్రీ కృష్ణదేవరాయల విగ్రహం వద్ద భాజీ సైజు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. జూ.ఎన్టీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఆయన మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, రాబోవు చిత్రం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మధ్యాహ్నం పేదలకు అన్నదానం చేశారు.

## విద్యుత్ కోతలతో అల్లాడుతున్న జనం

**అసలే వేసవికాలం ఆపై విద్యుత్ కోతలు**



శ్రీకాళహస్తి, మే 20 ప్రభాతవార్త : పట్టణంలో ఎన్నడు లేని విధంగా విద్యుత్ కోతలు ఎడాపెడ విధిస్తున్నారు. దీంతో చిన్న పిల్లలు,వృద్ధులు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. పట్టణంలోని 11వ వార్డులో బుధవారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు విద్యుత్ కోతలతో జనాన్ని బెంబేలెత్తిస్తున్నారు. మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అయితే సాయంత్రం ఐదు గంటల వరకు కూడా విద్యుత్ లేకపోవడంతో జనం ఇళ్లలో కునుకు తీయలేక ఇబ్బందులకు గురయ్యారు. అదేవిధంగా మరల రాత్రి కూడా ఇదే విధంగా ఇది సమస్య ఏర్పడింది. కనీసం కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో కూడా తెలియని అయోమయ పరిస్థితి. పూర్వపు రోజుల్లో ఇంటి మెడపై కరెంటు ఉన్న లేకపోయినా ఆరుబయట నిద్రించేవారు. ప్రస్తుతం భగభగ మండే ఎండల్లో ప్రజలకు ఏసీలు, కూలర్లుకు అలవాటు పడి ఇళ్లలోనే నిద్రించాల్సిన పరిస్థితి ఏర్పడి ఉంది. శ్రీకాళహస్తిలో టెంపుల్ టౌన్ గా పేరు ఉంది. ఎన్నడు లేని విధంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిస్తోంది. 11వ వార్డులో ట్రాన్స్ఫార్మర్ల సమస్య అధికంగా ఉంది. ఇక్కడున్న పాత ట్రాన్స్ఫార్మర్లను తొలగించి కొత్త ట్రాన్స్ఫర్లను ఏర్పాటు చేస్తే విద్యుత్ సమస్య కొంతవరకు తీర్చవచ్చునని అధికారులు అంచనా వేశారు. మరి ఆ దిశగా ఎందుకు అడుగులు వేయడం లేదు అనేది ప్రజలకు అంతుచిక్కని ప్రశ్న. కొన్ని సందర్భాల్లో ఓవర్ లోడ్డుతో ఈ ట్రాన్స్ఫర్‌ల వలనలో వోల్టేజి సమస్య తీవ్రమై విద్యుత్తు లేని సందర్భాల్లో కూడా నిద్రించిన రోజులు ఉన్నాయి.

## స్వచ్ఛ పదం కార్యక్రమంలో... పెరుమాళ్లపల్లి గ్రామంలో శుభ్రత చర్యలు



తిరుపతి రూరల్, మే 20 ప్రభాతవార్త: స్వచ్ఛ పదం కార్యక్రమంలో భాగంగా తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్లపల్లి గ్రామపంచాయతీలో బుధవారం శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో దయాసాగర్ పాల్గొని గ్రామంలోని ప్రధాన రోడ్లను స్వయంగా పర్యవేక్షిస్తూ శుభ్రం చేయించారు. గ్రామంలో చెత్తను తొలగించడం, డ్రైనేజీలను శుభ్రపరచడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని దయాసాగర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జానకిరామ్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని శుభ్రత కార్యక్రమాన్ని